
# విద్యార్థి వెలుగు

Volume III-Issue V

May 2020

# Self ESTEEM



## Valuing yourself


INSIDE

ముఖచిత్ర కథనం - 4

## ఆత్మ గౌరవం

## అతిథి సంపాదకీయం

# దేవుడు మన "ఆత్మగౌరవానికి" ఆధారం



దేవుడు పరాక్రమము గల బలాఢ్యుడా... అని గిద్యోనును పిలిచెను (న్యాయా 6:11). ఆ సందర్భంలో గిద్యోను ఆత్మనూన్యతాభావంతో ఉన్నాడు. ఎన్నో ప్రశ్నలు, అనుమానాలు అతని మనస్సులో ఉన్నాయి. దేవుడు ఆ పరిస్థితిలో గిద్యోనును దర్శించి బలపరచెను (న్యాయా 6:14). అయినప్పటికీ నా కుటుంబము మనష్షే గోత్రములో ఎన్నిక లేనిదని, నేను కనిష్ఠుడనని చెప్పాడు. ఆత్మనూన్యత భావానికిది నిదర్శనం. అయితే దేవుడు తాను తోడుగా ఉంటానని వాగ్దానం ఇచ్చి బలపరచెను.

అయినప్పటికి కొన్ని సూచనలు మరలా గిద్యోను దేవున్ని అడిగాడు. దేవుడు అతడడిగిన సూచనలను కూడా ఓపికతో నెరవేర్చినట్లుగా చూస్తాము. పాత నిబంధనలో క్రీస్తు ప్రభు ప్రత్యక్షతలను కొన్నిసార్లు యెహోవా దూతగా తన ప్రజలను దర్శించారు. సాక్షాత్తూ ప్రభువైన యేసు క్రీస్తు గిద్యోనును అన్ని సార్లు బలపరచి ఆత్మనూన్యత నుండి ఆత్మగౌరవంలోనికి నడిపించారు. ఆ తర్వాత గిద్యోను జీవితం మారింది. నిజంగానే విరోచిత కార్యాలు చేసి గొప్ప యోధుడుగా నిలిచాడు. కేవలం మూడు వందల మందితో మిడతల దండంత మిద్యానీయులు, అమాలేకియులు తూర్పు వారి మీదకు వెళ్ళి జయించాడు. ఎంత ధైర్యం కావాలి? అలాంటి విశ్వాసం ఎలా వచ్చింది? దేవుని ఆత్మ సహాయంతో దేవుని దర్శనం గిద్యోను పొందాడు. పూర్తిగా మారిపోయాడు.

క్రీస్తు ప్రభువు మన కోసం తన ప్రాణాన్ని అర్పించారంటే (రోమా 5:8) మనం అయన దృష్టిలో ఎంత విలువైన వారమో అర్థం చేసుకోవచ్చును. ఎందుకంటే అయన మనలను తన స్వరూపమందు తన పోలిక చొప్పున మనలను సృష్టించుకున్నాడు (ఆది 1:16) గనుక మనం కూడా గిద్యోను వలె మన అనుమానాలు, భయాలు, ప్రశ్నలు దేవునికి చెప్పుకొని ఆత్మనూన్యత నుండి బయటపడి ఆత్మగౌరవం (Self Esteem) కలిగి దేవుని కొరకు ఈ కరోనా దినాల్లో కూడా ధైర్యంగాను, బలంగాను జీవిద్దాం. మన కోసం ప్రాణం పెట్టిన క్రీస్తు ప్రభు త్యాగాన్ని బట్టి సంతోషంగా ఆయన కొరకు జీవిద్దాం. దేవుని పోలిక కలిగిన సర్వ మానవాళికి ఆయన ప్రేమను ప్రకటిద్దాం. అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికీ దయచేయును గాక! ఆమేన్!

– సహో.రాజేష్ దాసరి, స్టాఫ్
వరంగల్

**May 2020**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

# విషయ సూచిక

SELF ESTEEM 4
విశ్వవ్యాపితమైన పాపము 7
యోషీయా 9
కరోనా ఇది దేవుని వ్రేలా ? 11
డా.జాన్ మూడీ 16
కరోనా విపత్తులో విశ్వాసి స్పందన 22
ఆస్వాల్డ్ చాంబర్స్ 24
HOW TO COUNSEL OUR CHILDREN TO HAVE SELF ESTEEM IN THIER STUDENT LIFE 27
వాచ్‌మెన్ రావడం మంచిదే ! 29

## EDITORIAL BOARD
Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details
Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:**35233350086**
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing amount to Ph. 7386598974/ 8074042465.

## VV & LITERATURE Account Details
Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 7386598974/ 8074042465.
**Note:** This account is only for VV & Literature purchases

**Themes (May'20 to June'20)**
**June'20 : Peer Pressure -** తోటివారి ఒత్తిడి
Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com



ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు

## విజ్ఞప్తి

మీ
ఇ.యు, ఇ.జి.యఫ్
స్తుతి మరియు ప్రార్థనాంశాలు
అలాగే
రచనపై ఆసక్తి
కలిగిన వారు తమ
వ్యాసములు, కథలు, కవితలు
ప్రతి నెల 15వ తారీఖు లోపల
editorvv2018@gmail.com కు
పంపించగలరు

– ఎడిటోరియల్ బోర్డ్ –
యు.ఇ.యస్.ఐ – టి.యస్



# SELF-ESTEEM

Self-esteem is defined as "confidence in one's own worth or abilities". Wikipedia says, it is an individual's subjective evaluation of their own worth. In other words, an individual feeling worthy/confident based on his/her skills, abilities, accomplishments, status, financial resources, talents, appearance or anything he/she has or possess". Now a days, there are lot of discussions about Self-esteem, not only in Christian circles but everywhere. People are saying lack of Self-esteem (or low self-esteem) causes many issues including failure in academics/career, depression and suicidal tendencies. Noted psychologist Abraham Maslow included self-esteem in his hierarchy of human needs, in addition to the needs such as food, clothing, shelter, love etc... He described two different forms of "esteem", which are needed for everyone: the need for respect from others in the form of recognition, success and admiration, and the need for self-respect in the form of self-love, self-confidence, skill, or aptitude. When we look at Biblical view of Self-esteem, there are various opinions about it among



theologians. I will try to get into more practical aspects of it.

Low self-esteem includes the thoughts such as I am capable of nothing. I can't achieve anything. A person with low self-esteem doesn't try to do/achieve what God wants him to do/ achieve, because he thinks that he is not capable of doing it. He doesn't take up respon-sibilities in EU/EGF/Church etc... He doesn't keep higher goals for life. He keeps dwelling on past mistakes and conti-nues in negative outlook. He keeps criticizing himself for all failures. Even if someone comes to him with positive words, he tends to reject those words. He can even dump his pain on the people around him with his words, actions and reactions. His life can become un-pleasant to himself, his family and to his close associates.

Is low self-esteem same as humility? Not really. Jesus Christ was humble (Phil 2:8). But he was not having low self-esteem. He said, "The Spirit of the Lord is on me, because he has anointed me to proclaim good news to the poor. He has sent me to proclaim freedom for the prisoners and recovery of sight for the blind, to set the oppressed free, to proclaim the year of the Lord's favor." (Lk 4:18,19). He lived it. How do we get out of low self-esteem? We should be careful, opposite of low self-esteem can be pride. God opposes proud (James 4:6). If we only trust in our earthly resources, we will inevitably be left with a sense of worth based on pride. Jesus told us, "You also, when you have done everything you were told to do, should say, 'We are unworthy servants; we have only done our duty'" (Lk 17:10). Bible also says "For by the grace given to me I say to everyone among you not to think of himself more highly than he ought to think, but to think with sober judgment, each according to the measure of faith that God has assigned" (Rom 12:3).

Our self-esteem should not depend on what we do are what we have, but rather on who we are in Christ. We need to humble ourselves before Him, and He will honor us. Psalmist reminds us, "I said to the Lord, You are my Lord; apart from you I have no good thing" (Ps 16:2). Christians attain self-esteem by having a right relationship with God. We can know we are valuable because of the high price God paid for us through the blood of His Son, Jesus Christ. When we have healthy self-esteem, we will value ourselves enough to not become involved in sin that enslaves us. Instead, we should conduct

ourselves with humility, thinking of others as better than ourselves (Phil 2:3). John Piper said, *"If I could just feel better about me - better about the way I look, better about my height, my weight, my complexion, my hair, my mathematical ability - if I could just feel better about me, You wouldn't have good self-esteem. You wouldn't be healed. You were made to see God, love God, delight in God, and be stunned by God."* And we can do everything because of who our God is and how great He is. If that is so, can we really talk about "self"-esteem, when "self" died in Christ. Our life is all about Him. Our pursuits are all about Him. There is no self, in that sense. We are nothing. God is everything. Christ is all in all. Now, let us not worry about the vocabulary, but focus on how we can contribute to God's kingdom and fulfill our various roles in-spite of our weaknesses.

The solution to the problems mentioned in second paragraph (like "I can't achieve anything", "I can't take up that responsibility" etc…) is also there in understanding that we are just instruments in the hands of this great God, who used people like Moses. Moses tried to find excuses, when God called him from the burning bush. But he was used by God. It all begins with grace: "by the grace given to us" (Rom 12:3, 6). None of us deserves our "membership" in the body of Christ. Neither do we choose what parts of Christ's body we'll be. God assigns us our roles (Rom 12:3, 1 Cor 12:18). He places us just where He wants us for the purposes He has planned. Therefore each of us is needed where God has placed us. So, all that we need to do is, to submit to His will and plan.

"As in one body we have many members, and the members do not all have the same function, so we, though many, are one body in Christ, and individually members one of another" (Rom 12:4-5). None of us can accomplish God's purposes without the other. We are each very limited in what we can do and therefore beautifully interdependent upon each other.

To recap, our self-esteem comes from who God is, our relationship with Him, His grace in placing us in His body, the vision/mission/plans He has for us, our submission to His will and the interdependency we have with other believers. So, lets us focus on strengthening our relationship with God. Let's us focus on the spirituals gifts and talents he has given us. Let's be sensitive to the needs of the Kingdom of God and continue to pray to God, asking him to use us to meet those needs.

Let's all have right kind of self-esteem centered on God and go ahead in God's mission "Transforming India, one student at a time", in whatever capacity God wants us to be in.

- **Bro.Kodandaram**

Hyderabad




# విశ్వవ్యాపితమైన పాపము

### ఉపోద్ఘాతం

ప్రతి ఫలితానికి ముందు ఒక కరం ఉంటుందనేది జగమెరిగిన సత్యం. అయితే మానవుడు ఎదుర్కొనే సమస్యలకు మనం ఇప్పటివరకూ పరిష్కారం కనుగొనలేదనే చెప్పాలి. ఎందుకంటే మానవ జాతి సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయే గాని తగ్గుటలేదు. మనశ్శాంతి లేదు, ఆనందం లేదు. ఉదయం లేచి ప్రతిదినం మానవుడు వీటిని వెంటాడుతూనే ఉన్నాడు, అయితే దీనికి అంతం, పరిష్కారం లేదా. ఇంతకీ మన అశాంతికి, సమస్యలకు కారణం ఏమయి ఉండవచ్చు. దీనికి దేవుని వాక్యమైన బైబిల్, కారణాన్ని పాపం అని దానికి దేవుని శాపమే మానవ జాతి (ఎక్కువ శాతం ప్రజలు) ఇప్పుడున్న స్థితి అని చెబుతుంది. అయితే ఇతరుల అభిప్రాయాలు చూద్దాం.

### 1. పాపం పట్ల మానవుల (మతాల) అభిప్రాయాలు

#### హైందవం

1. పాపం లేదు. సృష్టి అంతా మాయ.
2. పాపం ఉంది; అది మనం చేసుకున్న ఖర్మ (ఈ జన్మ లేదా పూర్వ జన్మ).

#### ఖర్మ

పాపం లేదు పుణ్యం లేదు. మన స్థితి మనం చేసుకున్న దానిపై ఆధారపడి ఉంది.

#### బౌద్ధం

పాపం లేదు, దేవుడు లేడు. మన కోరికలే మన కష్టాలు, శ్రమలకు మూలం.

#### ఇస్లాం

పాపం ఉంది.

#### బైబిల్

పాపం (అనేది వాస్తవం) ఉంది (దేవుని ఆధీనంలోనే ఉంది, దేవునికి మించి లేదు).

పాపం గురించి ఎక్కువగా తెలుసుకునే ముందు మనం మానవుని గురించి కొన్ని సత్యాలు గ్రహించాలి. మానవుడు శరీరం, ప్రాణం మరియు ఆత్మల కలయిక. దేనిని సరిగ్గా పట్టించుకోకపోయినా గాని మానవునికి సమస్యలే. అయితే మానవుడు ఆత్మ మరియు మనస్సును వదిలి శరీరం మరియు సుఖమును వెంటాడి వీటికి కావాల్సింది కోల్పోతున్నాడు. అంత మాత్రమే గాక మనస్సుకు మరియు ఆత్మకు కావాల్సిన శాంతిని మరియు ఆనందాన్ని తప్పు దారులలో వెదుకుతున్నాడు. అయితే దేవుడు మానవుణ్ణి స్వేచ్ఛగా సృష్టించాడు. మరియు దేవుని పోలికలో సృష్టించాడు. వీటిని సరిగ్గా అర్థం చేసుకోవాలంటే దేవుని దగ్గర తెలుసుకోవాలి.

మరియు దేవుని వాక్యం పాపము గురించి ఏమి చెబుతుందో పూర్తిగా చూద్దాం.

### 2. పాపము నిర్వచనం

దేవుని వాక్యం పాపాన్ని ఈ క్రింది విధంగా వివరించింది.

1. ఆజ్ఞ అతిక్రమమే పాపము (1 యోహా 3:4) దేవుని మాట మీరడం
2. దేవుని ధర్మశాస్త్రాన్ని పాటించక పోవడం/లెక్కచేయక పోవడం
3. పడిపోయిన స్థితి (దేవుడు నిర్ణయించిన స్థాయి నుండి)
4. అపరాధ భావన (తప్పు చేశాననే మానసిక స్థితి) సృష్టించబడిన ప్రతి వ్యక్తిలో ఇవి అనుభవంలో ఉ

న్నాయి. అందుకే మానవుడు నిస్పృహ, చిరాకు మరియు అశాంతికి గురి అవుచున్నాడు.

### 3. పాపము ఆరంభం

సాతానుతో ఆరంభం అయింది (యెషయా 14:12-14).

సాతాను ద్వారా లోకంలో ఆదాము హవ్వలకు ప్రవేశించింది (రోమా 5:12; ఆది 3:1-21)

### పాపము రెండు రకాలు

**1. జన్మ పాపం (పుట్టుకతో వచ్చేది)**

ఎ. వారసత్వంగా సంక్రమించిన పాపం (రోమా 5:12, 18)

బి. ఆరోపించబడిన పాపం (నిందవేయబడిన పాపం) (రోమా 5:15,19)

**2. ఖర్మ పాపం (మనం చేసిన తప్పును బట్టి కలిగేది)** (చెప్పింది చేయకపోవడం మరియు వద్దు అన్నది చేయడం)

**మొదటి మానవుడు పాపము చేసాక వారు వెంటనే ఎదుర్కొన్న సమస్యలు/శాపాలు.**

- ఆత్మీయ మరణం
- సమస్య నుంచి పారిపోవడం లేదా దాక్కోవడం
- సిగ్గుపడడం (తప్పు చేసినందుకు మరియు నిజ స్థితిని గ్రహించి)
- ఇతరులపై నిందవేయడం (తప్పును ఇతరులపై త్రోయడం)
- వేరు వేరని విభజనలు

### 4. పాపము యొక్క ప్రభావం

- వారసత్వంగా వచ్చింది
- మానవుని స్వభావం చెడిపోయింది
- మానవులు దైవ హీనులయ్యారు (భక్తిహీనులు)
- విశ్వవ్యాపితమైనది
- అందరూ పాపులే
- సృష్టి లేదా లోకం (మానవ జాతి) ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రతి సమస్య దీని నుండే ఉద్భవించింది.

### 5. పాపం తీసుకువచ్చిన సమస్యలు

- శారీరక సమస్యలు (రోగాలు, మరణం, బలహీనత, తగ్గిన ఆయుష్షు, కలరా, మలేరియా, కరోనా)
- మానసిక సమస్యలు (అశాంతి, చిరాకు, నిరాశ)
- సామాజిక సమస్యలు (ఒంటరితనం, కులాలు, జాతులు, మతాలు, యుద్ధాలు)
- ఆత్మీయ సమస్యలు (రెండవ మరణం నరకం, దేవునికి దూరం అవడం, సరియైన దేవుణ్ణి తెలుసుకోకపోవడం)

### 6. పాప ఫలితము

- మరణం (శారీరక మరియు ఆత్మీయ)
- దేవునితో ఎడబాటు మరియు విగ్రహారాధన
- దేవుని ఉగ్రత మరియు దేవుని తీర్పు
- నిత్య నరకం

అయితే దీనికి పరిష్కారం దొరకాలి, మనం వెదకాలి. ప్రపంచంలో ఎంతోమంది మేధావులు, మానసిక వైద్యులు, సంఘసంస్కర్తలు, దేవతలనబడిన వారు వచ్చారు కాని ఎవరూ కూడా మానవుని (ప్రపంచ) సమస్యను తొలగించ లేకపోయారు.

### 7. పాపానికి దాని సమస్యలకు పరిష్కారము

పాపియైన మానవుడు తన సమస్యలకు తానే పరిష్కారం చూసుకోలేకపోయాడు. దేవుడే పరిష్కరించాలి. పరిష్కరించాడు కూడా. యేసు పాపాన్ని గూర్చి స్పష్టంగా తెలియ పరిచాడు. అంత మాత్రమే కాదు, దాని ఫలితాన్ని కూడా తొలగించాడు.

ఈ సమస్యలతో పోరాడుతున్న మనల్ని క్రీస్తు నెమ్మది, విశ్రాంతిని ఇస్తానని ఆహ్వానిస్తున్నాడు. నేనే మార్గమును సత్యమును జీవమును అని లోకానికి ప్రకటించాడు (మత్తయి 11:28). క్రీస్తే పాపానికి శిక్ష భరించి, మానవ సమస్య తీర్చి, పాప భారాన్ని తొలగించి మరియు దాని ఫలితం నుండి విడుదల కలిగించాడు.

### 8. ముగింపు

ఇదంతా చదివిన తరువాత మనకు అర్థమైనది మరియు దేవుని వాక్యం చెప్పేది ఏమంటే ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్య, పేదరికం, కరువులు, యుద్ధాలు, కరోనా కాదు గాని, పాప ఫలితమే. అయితే ప్రియ చదువరి! దాని పరిష్కారం దేవుడే మరియు ఆయన పంపిన క్రీస్తే.

సత్యం ఏమంటే యోహాను 1:29, ఎఫెసీ 1:7, హెబ్రీ 9:22 ప్రకారం క్రీస్తు మరియు ఆయన రక్తమే ఇప్పుడు ప్రపంచానికి ముఖ్యంగా నీకు అవసరం. నీ పాపాలు ఒప్పుకొని ఆయన యొద్ద పశ్చాత్తాపపడితే ఆయన నీ మానసిక, శారీరక, ఆత్మీయ సమస్య తీర్చి నిన్ను నిత్య జీవానికి వారసునిగా చేస్తాడు. లేదు కాదు కూడదు అంటే నరకమే నీ గతి.

– సహో. ఎస్. శ్రీనివాసు, స్టాఫ్
నల్లగొండ



అజ్ఞాత పాత్రలు

# యోషీయా

## మంచి బాలుడు ఒక మంచి రాజు

దేవుని ప్రేమించి, చెడును ద్వేషించి, చిన్న వయస్సులోనే రాజ పీఠాన్ని ఎక్కి 31 ఏళ్ళు పరిపాలన చేసిన ఇశ్రాయేలీయుల చివరి మంచి రాజు **"యోషీయా"**.

### 1.పరిచయం

యోషీయా 648 B.C లో పుట్టి 640-609 B.C ల మధ్య రాజ్యపరిపాలన చేసినట్లు చరిత్ర చెబుతుంది. తండ్రి ఆమోను. తల్లి యెదీదా. తాత మనష్షే. కుమారులు యెహోయాకీము, యెహోయాహాజు, సిద్కియా మరియు యోహానాను. తన ఎనిమిదవ ఏటనే రాజు పీఠాన్ని ఎక్కినవాడు. కారణం తన తండ్రి మరణం. తన తండ్రియైన ఆమోను ఒక రాజుగా ఏనాడు ఒక మంచి పనిచేయక, దేవుని వ్యతిరేకమైన హేయకార్యములు జరిగించి, దేవుని మార్గమందు నడువక, తన తండ్రి మనష్షే నడిచినట్లు యెహోవా దృష్టికి చెడునడత నడిచి, విగ్రహములను పూజించెను. చివరకు ఆమోను తన సేవకుల చేతిలోనే హతమాయెను (2 రాజు 21:20). ప్రత్యామ్నాయంగా దేశపు ప్రజలు ఆమోను కుమారుడైన 'యోషీయా'ను అతనికి మారుగా పట్టాభిషేకం చేసిరి.

### 2.పరిపాలన

యోషీయా కుటుంబ నేపథ్యం గమనిస్తే తన తండ్రితో సహా పితరులు అలాగే తన కుమారులు సైతం దేవునికి వ్యతిరేకంగా నడిచినవారే. కాని యోషీయా మాత్రం దానికి భిన్నంగా దేవుని కోసం ఒక మంచి రాజుగా, మంచి పరిపాలన అందించిన యూదా రాజుగా పేరు తెచ్చుకుంటాడు. యోషీయా మంచి పరిపాలనకు పునాది ఏమిటంటే, అతడు యెహోవా దృష్టికి యథార్థముగా నడుచుచు, కుడి యెడమలకు తిరుగక తన పితరుడగు దావీదు చూపిన ప్రవర్తనకు సరిగా ప్రవర్తించెను (2 రాజు 22:2).

యోషీయా 7 సం॥లు రాజుగా ఉన్న తర్వాత ప్రతి పని కోసం యెహోవా యొద్ద విచారించడం ప్రారంభిస్తాడు. యౌవ్వనస్థుడిగా ఉన్నప్పుడే ధైర్యముతో కూడిన పని చేస్తాడు. ఎంతోకాలంగా ఇశ్రాయేలీయుల్లో చాలా మంది చెడ్డగా ప్రవర్తించి, అబద్ధ దేవుళ్ళను ఆరాధించి, విగ్రహాలను మ్రొక్కేవారు. అటువంటి వాళ్ళందర్ని యోషీయా నిజమైన దేవున్ని ఆరాధించే దిశగా నడిపిస్తాడు. యూదా రాజులు చేయించిన అన్ని రకాల విగ్రహాలు, బలిపీఠములను పడగొట్టి ప్రజలందర్ని దేవుని వైపు నడిపించి, నిస్వార్థ పాలన అందిస్తాడు.



తన ఏలుబడిలో 18వ ఏట దేవుని ఆలయాన్ని మరమరమ్మత్తు చేయుటకు ముగ్గురు అధికారులను నియమించగా, వారు పనిచేస్తున్నప్పుడు ప్రధాన యాజకుడైన హిల్కీయాకు ప్రాముఖ్యమైన ధర్మశాస్త్ర గ్రంథం దొరుకుతుంది. ఆ గ్రంథం యోషీయా దగ్గరకు తీసుకెళ్ళి చదివి వినిపిస్తుండగా, ప్రజలు పూర్తిగా దేవుని నియమాలు అనుసరించట్లేదని తెలుసుకొని ఎంతో బాధపడి తన బట్టలు చింపుకొన్నాడు. ఈ కారణం చేతనే దేవుని కోపం తమపై వస్తుందని గ్రహించి, ప్రజలందర్ని సమావేశపరిచి, ఆ ధర్మశాస్త్ర గ్రంథంలోని మాటలన్నిటిని చదివి వినిపించెను. జనులందరు ఆ మాటలకు సమ్మతించారు (2 రాజు 23:1-3). తన పాలనలో ప్రజలందరు ధర్మశాస్త్రం ప్రకారం దేవుని విధులు, కట్టడలు అన్నీ పాటించేలా చేసిన నాయకుడు. అలాగే తన ఏలుబడిలో మునుపెన్నడును,

ఏ రాజును జరిగించని విధంగా ఎంతో గొప్పగా 'పస్కా' పండుగను యెహోవా కొరకు ఆచరించెను (2 రాజు 23:22). ఇది ఒక గొప్ప మైలురాయిగా నిలచెను.

### 3. వ్యక్తిత్వం

యెషీయా చిన్న వయస్సులోనే రాజు ఆయెను గనుక ఎన్నో కష్టాలను అధిగమిస్తూ పైకి వచ్చిన వ్యక్తి. ఎక్కువగా దేవుని ప్రేమించి, చెడును వ్యతిరేకించాడు కాబట్టే తన ప్రజలు సైతం తనలా దేవుని ఆరాధించాలని ఆరాటపడ్డాడు. ప్రవక్తియైన హుల్దా ద్వారా యోషీయా గురించి దేవుడు పలికిన మాట ఏదనగా 'నేను చెప్పిన మాటలను ఆలకించి, మెత్తని మనస్సు కలిగి, యెహోవా సన్నిధిని దీనత్వం ధరించి, నీ బట్టలు చింపుకొని నా సన్నధిని కన్నీళ్ళు రాల్చావు, గనుక నీవు చేయు మనవిని నేను అంగీకరించియున్నాను' (2 రాజు 22:19).

పరిపాలనలో తాను అనుసరించిన పద్ధతులను, తన నాయకత్వ వ్యక్తిత్వాన్ని బట్టి యోషీయా పొందిన గొప్ప సాక్ష్యం ఈ వచనంలో చూడవచ్చు ' అతనికి పూర్వమున్న రాజులలో అతని వలె పూర్ణహృదయముతోను, పూర్ణాత్మతోను, పూర్ణ బలముతోను యెహోవా వైపు తిరిగి, మోషే నియమించిన ధర్మశాస్త్రం చొప్పున చేసినవాడు ఒకడును లేడు, అతని తరువాతైనను లేరు' (2 రాజు 23:25).

### 4. జీవిత ముగింపు

సాక్ష్యాత్తు దేవుడే యోషీయా గూర్చి మంచి సాక్ష్యమిస్తాడు. అతని పరిపాలన సామర్థ్యం చెబుతుంది అతనివంటి రాజు మరొకరు లేరని. అతడు దేవుని ప్రేమించిన విధానం చూసినప్పుడు, దేవుని మార్గంలో ఎంత చక్కగా నడుచుకున్నాడో అర్థమవుతుంది. అటువంటి యోషీయా జీవితం అర్థాంతరంగా ముగుస్తుంది.

ఐగుప్తు రాజైన 'నెకో' యూఫ్రటీస్ నది యొద్దనున్న కర్కెమీసు మీదకి దండెత్తి వెళ్తున్నప్పుడు యోషీయా అతని మీద యుద్ధానికి బయలుదేరెను. అసలు యోషీయాకు సంబంధం లేని యుద్ధం. అప్పటికి నెకో రాజు తన రాయబారులను పంపి స్పష్టంగా చెప్తాడు. 'రాజా, నాతో నీకేమి? దేవుని ఆజ్ఞ ప్రకారం చేస్తున్న నా జోలికి రావద్దు'. అయినా నెకో మాట వినక యోషీయా మారువేషం ధరించి మెగిద్దో లోయయందు యుద్ధం చేయగా, నెకో విలుకాండ్రు వేసిన బాణం తగిలి యోషీయా ప్రాణాలు విడిచెను (2 దిన 35:20-27). తాను జీవించిన జీవితం, అందించిన పరిపాలన, పొందిన గొప్ప సాక్షానికి వ్యతిరేకమైనది యోషీయా ముగింపు. ఇది కేవలం తన అవిధేయత వల్ల జరిగిందని చెప్పవచ్చు.

### 5. మనకు నేర్పుతున్న పాఠాలు

యోషీయా జీవితంలో జరిగిన ప్రతి సంఘటన ద్వారా అనేక పాఠాలు నేర్చుకోవచ్చు. వాటిల్లో కొన్ని చూద్దాం.

- చిన్న వయస్సులోనే యోషీయా రాజు పీఠాన్ని ఎక్కాడు. దేవుని పనికి వయస్సుతో సంబంధం లేదు. సిద్ధపాటు ఉంటే చాలు.
- నాయకునిగా ప్రజలను నడిపించుటకు ప్రతి విషయం గూర్చి దేవుని యొద్ద విచారణ చేస్తాడు. ఆత్మీయ నాయకులుగా ఉన్న మనకు సైతం 'ప్రార్థన' ఆయుధంగా ఉండాలి.
- దేవుడే స్వయంగా యోషీయా గూర్చి తన ప్రజల యెదుట సాక్ష్యమిస్తాడు. నేడు మనం కూడా మనుష్యుల మెప్పు కోసం కాక, దేవుని దృష్టిలో మంచి సాక్ష్యం పొందాలి.
- తన పరిపాలన అంతటిలో దేవుని కోసం చేసిన 'పస్కా పండుగ' మనుపు ఎవ్వరూ అంతా గొప్పగా చేయలేదు. దేవుని కోసం తలపెట్టే ఏ కార్యక్రమమైనా గాని మన ముందు తరానికి ధీటుగా, తర్వాత తరానికి గొప్ప మాదిరిగా ఉండాలి.
- దేవుని ప్రేమించడంలో, ఆయన ఆజ్ఞలను కట్టడలను పాటించడంలో, పాటింపచేయడంలో దిట్ట. నేడు మనం కూడా దేవుని వాక్యానుసారంగా, ఆయన ఆజ్ఞకు లోబడి జీవిస్తేనే మాదిరి జీవితం కలిగిఉంటాము.
- 31 యేళ్ళు మంచి పాలన అందించిన యోషీయా, తనకు అవసరం లేని, దేవుని చిత్తం కాని యుద్ధంలో పాల్గొని మరణిస్తాడు. కొన్నిసార్లు మితిమీరిన మన ఆత్మీయత దేవుని చిత్తంలో నుండి బయటకు నడిపిస్తుందేమో ప్రతిరోజు పరీక్షించుకోవాలి లేదంటే శిక్ష తప్పదు.

**దేవుడు అట్టి కృపను**
**మనందరికి దయచేయును గాక! ఆమేన్!**

– **బ్రదర్. డి. రాము**, కాటారం.

**గమనిక**
లాక్‌డౌన్ నేపథ్యంలో **'విద్యార్థి వెలుగు'** మే 2020 సంచికను పోస్టు ద్వారా పంపలేకపోవుచున్నాము.



ప్రత్యేకం

# కరోనా ఇది దేవుని వ్రేలా?

## ప్రభువు దినమునకు ముందు సూచన

**"ఈ ప్రపంచంలో ఏమి జరుగుతుందో ఆ సత్యం, వార్తా పత్రికలోనిది కాదు గాని లేఖనాలలోనిది"**

మీరు సంక్షోభంలో, శ్రమలలో ఉన్నప్పుడు అనేక రకాల మాటలు వినబడే అవకాశం ఉంది, ఆశావాది చెప్తూ ఈ సంక్షోభం, శ్రమలు త్వరలోనే ముగుస్తాయని, అందువల్ల ధైర్యంగా ముందుకు సాగాలని అంటాడు, నిరాశావాది మాత్రం దారుణం జరుగుతుందని, తప్పించుకొనే అవకాశం లేదని అంటాడు, అపహాసకులు ప్రతి నివేదికను ప్రశ్నిస్తూ అది ఎటువంటి మార్పు తెస్తుందో అని అంటారు.

ప్రపంచం బయటపడని సంక్షోభంలో ఉంది. ఏ ఒక్కరు కూడా ఇలాంటి పరిస్థితి జరగాలని కోరుకోరు, కానీ మనం ప్రస్తుతం ఆ సంక్షోభంలోనే ఉన్నాం. అంతర్జాతీయ నాయకుల నుండి సామాన్య మానవుని వరకు ప్రతి ఒక్కరు ఇబ్బంది పడుతున్నారు, మనం కనిపించని శత్రువుతో పోరాడుతున్నాం. దేశాలు నేరారోపణ చేసే ఆటలో ఉన్నాయి. చైనా దేశం కరోనాను బయో ఆయుధంగా సృష్టించేందుకు లక్ష్యంగా ఉందని, మరికొంత మంది వైరస్ గలవారిని నిందిస్తున్నారు, కొన్ని ప్రభుత్వాలు వారి సాధారణ ప్రవేశాల నిమిత్తం నిందించబడుతున్నాయి, కొంత మంది అధికారులు వారి నిర్లక్ష్య ప్రవర్తన వలన నిందించబడుతున్నారు మరియు ఈ నేరారోపణ, నిందించుట అనే ఆటలో వారు కొనసాగుతూనే ఉన్నారు.

కాని ప్రవక్తయైన యోవేలు తన దినములోని సంక్షోభాన్ని, మిడుతల దాడి మరియు తెగులును వాస్తవిక దృక్పథంలో మరియు అత్యున్నతమైన దేవుని వాక్యం నుండి చూశాడు. విచారకరంగా ఈ రోజుల్లో కూడా కొంత మంది క్రైస్తవులు వివిధ రకాల నివేదికలను, సిద్ధాంతాలను పట్టుకుంటున్నారు మరియు లేఖనాల ద్వారా సంభవించే సంక్షోభాలను మరచిపోతున్నారు మరియు దేవుడు సంభాషించడానికి ప్రయత్నించే విషయాలను విస్మరిస్తున్నారు.

కాని మనల్ని సంధించే మిలియన్-డాలర్ ప్రశ్న "ఈ అంటువ్యాధి లేదా తెగులు లేదా కరోనా వెనుక దేవుని వ్రేలు చూడగలమా? "మనకు దేవుని నుండి సందేశం ఉందా? ఈ సంక్షోభం వెనుక ఉన్న వాస్తవాన్ని మనం త్రవ్వుదాం, ఈ సంక్షోభం యొక్క ప్రభావం యేసు యొక్క పుట్టుకకు ముందు 2700 సంవత్సరాల క్రితం ప్రవక్తయైన యోవేలు ప్రవచనము ద్వారా మానవ జాతిపై రాబోయే తీర్పులకు పరిష్కారం జరిగింది. ఇది ఒక అద్భుతమైన మరియు ఉత్తేజకరమైన విషయం కాదా?

### ప్రభువు దినము యోవేలు యొక్క ప్రవచన ప్రధాన అంశం

ఈ ముఖ్యమైన భావాన్ని మనం అర్థము చేసుకుంటే, యోవేలు యొక్క మొత్తం ప్రవచనం దానిలోని అద్భుతాన్ని అర్థము చేసుకోవచ్చు. పాత నిబంధన తరచుగా మూడు విధాలుగా ప్రభువు దినము గురించి మాట్లాడుతుంది.


**మొదటిగా, ఇప్పుడు ఏమి జరుగుతుంది,** ఇది ప్రత్యేకంగా ప్రవక్తల రోజులలో చెప్పబడింది, దీనిని ప్రభువు యొక్క తక్షణ దినముగా (immediate day of the Lord) పిలుస్తాము.

**రెండవది , సమీప భవిష్యత్తులో ఏమి జరుగుతుంది,**

దీనిని మనం సమీపమైన ప్రభువు యొక్క దినముగా(imminent day of the Lord) పిలుస్తాము.

**మూడవదిగా, చివరికి ఏమి జరుగుతుందో** అనగా దేవుడు దేశాలను లెక్కించుటకు పిలిచినప్పుడు దానిని మనము "ప్రభువు యొక్క అంతిమ దినముగా" (ultimate day of the Lord) పిలుస్తాము.

యోవేలు 1: 4 లో చెప్పినట్లు యూదా దేశంపై జరిగిన మిడుతల దాడి మునుపెన్నడూ జరగని ఒక దండయాత్రగా నిలిచింది, ఈ మిడుతలు శక్తివంతమైనవి మరియు లెక్కించలేనివి (6వ), వాటికి పళ్ళు సింహపు కోరలవంటివి (6bవ) మరియు వాటి కాటు ఆడుసింహపు కాటువంటిది (6cవ) దీనితో వారు నాశనమయ్యారు, కొల్లగొట్టబడ్డారు (శూన్యముగా చేయబడ్డారు), ఆకలితో అలమటించారు, వారి మార్గంలో గల ప్రతిది మ్రింగివేయబడింది, పొలము పాడైపోయెను, తీగలు, ద్రాక్షచెట్లు, తైల వృక్షములు, దానిమ్మ చెట్లు, ఈత చెట్లు, జల్దారు చెట్లు, ఆహారం, పండ్లు, గోధుమ కట్లలు పాడైపోయాయి మరియు నాశనం చేయబడ్డాయి.



ఈ తెగులుకు 'తోడుగా పుండు మీద కారం చల్లినట్లుగా, ఆరని అగ్ని బహిరంగ పైరును, పచ్చికను నాశనం చేసింది, ఆ మంట తోట చెట్లన్నిటిని కాల్చివేసెను మరియు నీటి ప్రవాహాలు కూడా ఎండిపోయాయి (19వ) సాధారణంగా సుస్పష్టంగా కనిపించే లేఖనాలను మనం త్రవ్వి చూడము. మన పెద్ద ప్రశ్నకు ఆశ్చర్యకరమైన మరియు ఆత్మ-పరిశోధనకు సంధానం ఇదే "నిజానికి ఈ విధ్వంసకర విపత్తులకు మరియు ఈ ఘోరమైన మిడుతల యొక్క తెగులు వెనుక దేవుడు ఉన్నాడు". యోవేలు 2 : 11 దేవుని వాక్యం తెలియజేస్తున్నట్టుగా "యెహోవా తన సైన్యమును నడిపించుచు ఉరుమువలె గర్జించుచున్నాడు, ఆయన దండు బహు గొప్పదైయున్నది". అదే విధంగా 2 : 25 లో తెలియజేస్తూ ".. మీ దేవుడైన యెహోవా నామమును స్తుతించునట్లు నేను పంపిన మిడుతలను, గొంగళి పురుగులను, పసరు పురుగులను, చీడ పురుగులును అను నా మహా సైన్యము తినివేసిన సంవత్సరముల పంటను మీకు మరల నిత్తును". ఈ సత్యం ఎంతో ఆనందాన్నిస్తుంది. ఇది దేవుని తీర్పు మాత్రమే కాదు, మరో విధంగా చెప్పాలంటే ఇది ప్రభువు యొక్క తక్షణ దినముగా పిలుస్తాము. గనుక మనము ఇక ఈ నేరారోపణ (నిందించడం) ఆపేద్దాం మరియు మన పాపం మరియు లోపాలను బట్టి మానవజాతిపై దేవుని యొక్క శాపంగా మరియు ఈ ఘోరమైన వైరస్ వెనుక దేవుడు ఉన్నాడని అర్థం చేసుకొందాం.

ఈ మిడుతల వలన కలిగిన తెగులు, దేశం మీదికి తెచ్చిన శక్తివంతమైన ప్రతిఘటనాలను యోవేలు ప్రవక్త పరిశీలిస్తున్నారు, అవి

**మొదటగా, మానవుల జీవిత ప్రాథమిక అవసరాలను లక్ష్యంగా చేసుకొన్నాయి (10 వ)**

జీవితం యొక్క ప్రాథమిక అవసరాలు "ధాన్యం, ద్రాక్షరసం మరియు తైలము''. బాధాకరంగా ఈ మూడు అందుబాటులో లేకుండా అయ్యాయి లేదా ఇతర మాటలలో ఈ తెగులు నాశనం చేసింది. కీర్తన 104:15 వ వచనంలో దేవుని వాక్యం స్పష్టంగా చెప్తుంది, మనుష్యుల హృదయాలను సంతోషపెట్టు ద్రాక్షారసమును, వారి మొగములకు(face) మెరుగు నిచ్చు తైలమును, వారి హృదయమును బలపరుచు ఆహారమును ఆయన పుట్టించుచున్నాడు.

ప్రముఖ వేదాంత వేత్త జాన్ కెల్విన్ గారు ఒక సారి ఇలా చెప్పాడు, "దేవుడు మానవుల నుండి ప్రాథమిక అవసరాలను నిలిపివేసినప్పుడు, ఒక మూర్ఖుడు మాత్రమే నేను దేవుని చేత మొత్తబడలేదు అంటాడు. ఎప్పుడైతే మన జీవిత ప్రాథమిక అవసరాలు ప్రభావితం అవుతాయో అప్పుడు మనం కూర్చొని దేవుని హెచ్చరికను తీవ్రంగా గమనిస్తాము". దేశం అంతటా ఈ కరోనా వైరస్ యొక్క దాడివలన స్థానిక ప్రదేశాలలో ప్రజల సామూహిక నిష్క్రమణ (Lockdown) లో ఆహారం, నివాసం వంటి జీవితం యొక్క ప్రాథమిక అవసరాలు లక్ష్యంగా మారాయి.

**రెండవది, మానవులకు సంతోషమేమియు లేకపోయెను (12 వ)**

దేవుడు ప్రజల శారీరక, భావోద్వేగ, ఆధ్యాత్మిక జీవితాలను మొత్తడంతో మానవులలో చిరునవ్వు, సంతోషము కరువైపోయింది. మానవులకు సంతోషం లేకపోవడానికి కారణం వాక్యంలో మూడు ప్రత్యేక సందర్భంలో ప్రస్తావించబడింది. 10 వ వచనం ప్రకారం వివాహం వద్ద క్రొత్త ద్రాక్షరసం లేకపోవడం, పొలము, ధాన్యం పాడైపోవడం మరియు 13 వ వచనంలో దేవుని మందిరంలో నైవేద్యమును, పానార్పణమును నిలిచిపోవడం. ఇవన్నీ కూడా ధారాళముగా ఇచ్చే దేవుని నుండి ఉత్పహించుటకు ఇచ్చే బహుమానాలు కాని ఇప్పుడు అవన్నీ దూరం చేయబడ్డాయి మరియు మానవులలో సంతోషం లేకపోయెను. ఈ రోజుల్లో కూడా అదే పరిస్థితిని మనం

అనుభవిస్తున్నాము.

ఇప్పుడు మనలో అంటువ్యాధితో కలుషితమైన వాతావరణ విషయంలో భయంతో, అనిశ్చితి కలిగిన వారమై, భవిష్యత్తు గురించి మరియు ఆందోళనల సమయాలతో, సామాజిక దూరం(social Distance) మనలను మన ప్రియులైన వారి నుండి దూరం ఉంచడం, ప్రతి ఒక్కరు ఇతరులను చూచి భయపడడం, గాయం మరియు భయం మనలను పరిపాలించడం, కొందరు నిరాశకు గురవడం, కార్యాలయాలలో పనిచేసే వారిలో నవ్వులేకపోవడం మరియు ఇంట్లో ఉండి పనిచేయడం (work from home) కూడా చాలా మందిని ఒత్తిడికి గురి చేస్తుంది.

**మూడవది, దేవుడిని ఆరాధించు ప్రజలు నిలిచిపోయారు, 9, 13 వ**

దేవుని మందిరములో ప్రజలు దినమునకు రెండుసార్లు ధాన్యాన్ని మరియు గోధుమ సమర్పణలు చేసేవారు. ఈ సమర్పణలు ప్రభువుకు సుమధుర వాసన నిస్తాయి మరియు దేవునికి ప్రజలకు మధ్యగల నిబంధన సంబంధాలను గురించి గుర్తు చేస్తాయి. కాని గోధుమలు, తైలము తెగులు చేత నాశనం అవ్వడము చేత యాజకులు ఈ నైవేద్యాలను ప్రభువుకు సమర్పించ లేకపోతున్నారు. ఇంకో విధంగా చెప్పాలంటే మందిరం యొక్క సేవలను నిలిపివేశారు. అందువల్ల దేవుని వైపు నుండి హామీ లేదు మరియు దేవుడు నిశ్శబ్దంగా ఉన్నాడు.

నేడు కూడా దేశవ్యాప్తంగా వేల చర్చిలు మూతపడ్డాయి. కరోనా వైరస్ యొక్క పరిణామాలు దేవుని ప్రజల ఆరాధన జీవితాన్ని ప్రభావితం చేశాయి. కొన్ని ప్రాంతాలు సంక్లిష్ట ప్రాంతాలుగా పరిగణించారు. దేవుడు లేని అంతులేని అంతర్గత అనుభవాన్ని చూస్తూ , మన పెదవులతో దేవుణ్ణి స్తుతిస్తున్నాం, కాని మన హృదయాలు ఆయనకు దూరంగా ఉన్నాయి, ప్రార్థనలు స్వార్థపూరితంగా మరియు అర్థరహితంగా ఉన్నాయి, మన ప్రయోజనాల కోసం దేవుణ్ణి ఉపయోగించాలని మనం కోరుకొంటున్నాము, కొన్ని చర్చిలలో లేఖనాలు(వాక్యం) తుది అధికారంగా పరిగణించబడుటలేదు, కొన్ని చర్చిలలో బోధించడం అనాసక్తిగా మారాయి మరియు చనిపోయినట్లుగా ఉన్నాయి. కొంతమంది క్రైస్తవులు వారి శ్రేయస్సు కొరకైన సువార్త మాటలు వినడానికి మాత్రమే ఇష్టపడుతున్నారు. కొంతమంది పాస్టర్లు ప్రజలు ఏమి వినాలని ఇష్టపడుతున్నారో వాటినే ప్రకటిస్తున్నారు, మరియు వారికి అవసరమైన సత్యాన్ని ప్రకటించడం లేదు. కార్పొరేట్ ఆరాధన భక్తి అయింది. కొన్ని క్రైస్తవ చర్చిలు వినోదానికి మరియు అభిమానాన్ని ప్రదర్శించే ప్రదేశంగా మారాయి. కాని మనము, ఈ చర్చి ప్రపంచంలో ఉప్పువలె మరియు కాంతివలె నిలచిపోవాలి. మనము నిజముగా మన క్రియల ద్వారా దేవుణ్ణి బాధపెట్టాము మరియు కొంతవరకు తన తీర్పును ఎదుర్కొంటున్నాము.

**నాల్గవది, జంతువులు మరియు సృష్టి నిశ్శబ్దంగా బాధపడుతున్నాయి (18 – 20 వ)**

ఆవులు మరియు గొర్రెలు వంటి జంతువులు రోజంతా తినడానికి ఇష్టపడతాయి మరియు రాత్రి సమయంలో సరిగ్గా నెమరువేసుకొంటాయి, ఇప్పుడు అవి అటు ఇటు పచ్చని మేత కోసం సంచరిస్తున్నాయి కాని మేత స్థలములు మంట చేత కాల్చివేయబడ్డాయి. పశువులు దేవుని యెదుట దుఃఖంతో మానవుల వలె వాటి భావాలను వ్యక్తం చేస్తూ దేవునికి మొరపెట్టుచున్నాయి ఇంకా చెప్పాలంటే అవి కలవరపెడుతున్నాయి, అవి మానవుల యొక్క పాపములను అనుభవిస్తున్నాయి మరియు మన మందరం కనికర దేవుడిని బాధపెట్టామని అవి మనతో పాటు గుర్తిస్తున్నాయి. కొద్దినెలల క్రితం ఆస్ట్రేలియాలో విధ్వంసకరమైన అగ్నితో వేలాది జంతువులు సజీవంగా దహనమయ్యాయి. రోమా 8:22 లో అపోస్తులుడైన పౌలు చెప్పినట్లు " సృష్టి యావత్తు ఇది వరకు ఏకగ్రీవంగా మూలుగుచు ప్రసవవేదన పడుచున్నదని యెరుగుదుము.

యోవేలు ప్రవక్త ఈ తెగులును మరియు అది జరిగించిన నష్టాన్ని చూసి నలుగురు వేర్వేరు, బాధ్యతాయుత వ్యక్తులను ప్రస్తావించాడు మరియు వారు సాధారణంగా చేసే పనులకు వ్యతిరేకంగా సరిగ్గా చేయాలని హెచ్చరించాడు.

**మొదటి వారు, పెద్దలు (2 వ)**

పెద్దలు సమాజంలో గౌరవనీయమైన వారు, సాధారణంగా మాట్లాడటం మరియు సూచనలను అందించటం చేయాలని కోరుకొంటారు కానీ యోవేలు మొదట వారిని చెవియొగ్గి వినుడి అని అడుగుతాడు. తమ జీవిత కాలంలో ఇలాంటి విపత్తులాంటివి ఎప్పుడు చూడలేదు. తమ పిల్లలకి, వారి పిల్లలకి ఆ తరువాత తరం వారికి తెలియజేయాలంటాడు. మానవులకు పేలవమైన జ్ఞాపకశక్తి వచ్చింది, ముఖ్యంగా వారు దేవుని యొక్క పనులను మరియు తీర్పును సులభంగా మర్చిపోతున్నారు. ఈ సంక్షోభం తీసుకువచ్చిన తీవ్ర నష్టాన్ని దేశం గుర్తించుకోవాలని యోవేలు కోరుకొంటున్నాడు. మనం కూడా ఈ ఘోరమైన కరోనా వైరస్ మరియు దాని యొక్క

శక్తివలన దాదాపు 190 దేశాలు, మానవజాతి ప్రభావితం చేసినదాన్ని మరియు 1,50,000 లకు పైగా ప్రజలను హతమార్చిన విషయాన్ని మరచిపోయే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని మనం దేవుని యొక్క వ్రేలిగా గుర్తించాలి, ప్రభువు యొక్క తక్షణ రోజుగా మరియు తరువాతి తరానికి ఈ సంక్షోభ సమయాలను మరియు సత్యాలను తెలియచేద్దాం.

**రెండవవారు, మత్తులు (త్రాగుబోతులు),(5వ)**

త్రాగుబోతులు సమాజంలో కనీస బాధ్యతలేని, బాధలేని వ్యక్తులు, వారిని స్వీయ భావన వ్యక్తులు అని కూడా అంటారు. వారి చుట్టూ జరుగుతున్న విషయాలు వారిని ప్రభావితం చేసేంత వరకు వారు వాటి గురించి పట్టించుకోరు, వారు నిద్ర మరియు ఉల్లాసం చేయడానికి ఇష్టపడువారు. వారికి జీవితం ఎప్పుడు సులభమే, యోవేలు వారిని మేల్కొని, కన్నీరు విడువుడి, రోదనము చేయుడి అని అంటాడు. ఎందుకంటే వారు ఎక్కువగా ప్రేమించేది కూడా వారి నోటికి రాకుండా నాశనమైయ్యింది. దేవుడు మనలను జెఫన్యా 1:12 లో ఇలా హెచ్చరించాడు "ఆ కాలమున నేను దీపములు పట్టుకొని యెరూషలేమును పరిశోధింతును, మడ్డి మీద నిలిచిన ద్రాక్షారసము వంటి వారై యెహోవా మేలైనను కీడైనను చేయువాడు కాడని మనస్సులో అనుకొనువారిని శిక్షింతును."

**మూడవవారు, రైతులు (11వ)**

రైతులు సమాజంలో అత్యంత క్రమశిక్షణతో, కష్టించి పని చేసే వ్యక్తులు, మరియు వారు వారి పనిని బట్టి ఆనందించువారు. వారి ఏకైక ఆశయం దేశం కోసం ఆహారాన్ని ఉత్పత్తి చేసి అందించడం మరియు వారు దీనిని బట్టి ఎంతో గౌరవించబడతారు. వారు పాటలు పాడటానికి మరియు పంటకోసం వేచి ఉండటానికి ఇష్టపడతారు. కాని యోవేలు వారిని నిరాశ, రోదన మరియు దుఃఖ స్వరాలతో పాడమని కోరుతాడు. తెగులు ప్రతి వస్తువును నాశనం చేస్తున్నందున ఇది రైతులు విలపించే సమయం.

**నాలుగవ వారు,యాజకులు 13వ**

యాజకులు సమాజంలోని ప్రముఖులు మరియు వారు అద్భుతమైన వస్త్రాలు ధరించువారు మరియు ఆలయంలో బలులు అర్పించువారు. యోవేలు వారిని వాటికీ ప్రతిగా, సరిగ్గా వ్యతిరేకంగా చేయుమని అడుగుతాడు, వారు అద్భుత వస్త్రాలను వదిలి గోనెపట్ట ధరించాలి, అంగలార్చాలి, రోదనము చేయాలి మరియు వారు ఉపవాసదినము కొరకు పెద్దలనందరిని సమకూర్చాలి, మరియు రాత్రంతా



ఉపవాసములో గడపాలి.

ఇక్కడ సమాజంలోని నాలుగు విభిన్నమైన, బాధ్యతాయుత సభ్యులను చూసాము. వారు సరిగ్గా వారు చేసే పనులకు వ్యతిరేకంగా పనులను చేయుమని హెచ్చరించబడ్డారు. పెద్దలు వినాలి మరియు తెలియచేయాలి, త్రాగుబోతులు నిద్రలేచి ఏడవాలి, రైతులు విభిన్న పాటలు పాడవలెను మరియు యాజకులు గోనెపట్ట కట్టుకొని అంగలార్చాలి. ఏ గుంపుకు మనం దగ్గరగా ఉన్నాము ?

**ఒకే పరిష్కారం**

ప్రవక్త యోవేలు ఈ భయంకర సమస్యకు పరిష్కారంగా దేవునియెదుట అంగలార్చుడి అని తెలియజేస్తున్నాడు (14వ). మన చుట్టూ జరిగే పరిస్థితులు, ఇతరులను నిందించడం, విషయాలను బట్టి మన పరుపులను తీసి పరిస్థితుల కోసం అంగలార్చడం సాధ్యమే. కాని దేవుని యెదుట, ఒక మాదిరిగా యోవేలు స్వయంగా దేవునికి మొఱ్ఱపెట్టుచున్నాడు (19వ) మరియు ఇతరులను అడుగుతూ దేవుని యెదుట అంగలార్చుచున్నాడు. జంతువులు కూడా ఎటువంటి ప్రేరణ లేకుండా దేవుని యెదుట మొఱ్ఱపెట్టుచున్నాయి. కాని మానవులకు మాత్రం ప్రేరణ మరియు బోధించాల్సిన అవసరం వస్తుంది. యోవేలు 1:14 వచనంలో ఉపవాసదినము ప్రతిష్ఠించుడి అని పిలుపునిచ్చాడు, మన బాహ్య క్రియల కలయిక మన హృదయాల అంతర్గత గుండె పరిస్థితిని వ్యక్తపరుస్తాయి. ఒక్కరు మరొకరితో లేకపోతే అది ఒక వెలితి, యోవేలు కూడా పరిస్థితి యొక్క ఆవశ్యకతను అర్థం చేసుకోమని మరియు పెండ్లి కుమారుడు అంతఃపురములో నుండియు, పెండ్లికుమార్తె గదిలో నుండి రావలెనని కోరుతున్నాడు . (2:16 వ) ప్రార్థన కోసం పిలుపునిచ్చిన ప్రపంచ క్రైస్తవులను బట్టి మనం దేవుణ్ణి స్తుతిద్దాం. దేవుని తీర్పును బహిష్కరించుటలో దేవుని దయ చూపించడానికి దేవుని యెదుట అంగలార్చుదాం.

మనము అధ్యయనం చేసిన యోవేలు యొక్క మొదటి అధ్యాయం ప్రవక్త కాలంలో జరిగిన మిడుతల యొక్క దాడి మరియు అవి దేశాన్ని ఎలా ప్రభావితం చేశాయి అనే విషయాన్నీ చూసాము. ఈ సంక్షోభం యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే దేవుడు మానవుల యొక్క జీవితాలను బట్టి బాధపడ్డాడు మరియు దేవుడు వారిని శిక్షించాడు. 2:11 ప్రకారం సైన్యం యొక్క అధిపతి దేవుడే. ప్రజలు ఒకవేళ దేవుని యెదుట ఏడుస్తే ఈ శిక్ష లేదా పరిణామాలు మారవచ్చు. యోవేలు ప్రభువు యొక్క తక్షణ దినమును

ప్రజల జీవితాలలో జరిగిన సంఘటనలను చూస్తున్నాడు, దీని కోసం దేవుడు ముందుగానే హెచ్చరికను మరియు చాల ముఖ్యమైన భవిష్యత్తు సూచనలు ఇచ్చాడు.

ఈ రోజు కరోనా వైరస్ అనేది ప్రభువు యొక్క అంతిమ రోజు లేదా ! ప్రభువైన యేసుక్రీస్తు రెండవ రాకడ యొక్క ముందస్తు సూచన. మనం మనుష్యులుగా (క్రైస్తవులు మరియు క్రైస్తవేతరులు) కలసి మన పవిత్ర దేవుడిని కించపరచడం వలన కొంతవరకు దేవుని యొక్క ఉగ్రతను అనుభవిస్తున్నాము. మరియు ఇది రాబోయే విషయాల యొక్క ముందస్తు సూచన మాత్రమే. క్రైస్తవేతరులు ఈ పరిణామాలను అర్థం చేసుకోలేరు కాని క్రైస్తవులైన మనం హెచ్చరికలను చదువగలుగుతున్నాము మరియు మనకు సహాయం చేయమని మరియు బెయిల్ (bail) ఇవ్వమని మొఱ్ఱపెట్టాలి. ఇలాంటి సమయంలో మనం ఎక్కువ పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది.

* మొదటిగా, తీరలేని అవసరాలలో ఉన్న వారికోసం ప్రార్థించడం, సహాయం చేయడం మరియు వారి యొక్క మానసిక, శారీరక అవసరాలను సాధ్యమైనంత వరకు తీర్చాలి.
* రెండవదిగా, మంచి పౌరులుగా మనం ప్రభుత్వం మరియు స్థానిక అధికారుల ఆదేశాలకు కట్టుబడి ఉండాలి.
* మూడవదిగా, ముఖ్యంగా ప్రభువు హెచ్చరికలకు సంబంధించి ప్రపంచానికి అవగాహన కల్పించాలి.

ఈ సంక్షోభం ప్రభువు నుండి కలిగినదని ప్రజలకు నమ్మకం కలిగితే వారు దేవుని సహాయం కొరకు మరియు క్షమాపణ కొరకు దేవుని వైపు తిరుగుతారు. ఖచ్చితంగా ఈ కనిపించని వైరస్ దేవుని వ్రేలుగా మరియు ప్రభువు దినమునకు ముందస్తు సూచన.

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ప్రభువు యొక్క తక్షణ దినము (immediate day of the Lord) మరియు ప్రభువు యొక్క అంతిమ దినముకు (ultimate day of the Lord) మధ్య మనకు ప్రభువు యొక్క సమీపమైన దినము (imminant day of the Lord) ఉంది.

యేసు క్రీస్తు ప్రపంచానికి వచ్చాడు, మన పాపాల కోసం చనిపోవడానికి మాత్రమే కాదు గాని దేవుని యొక్క పవిత్ర ఉగ్రత తీర్చడానికి వచ్చాడు. యోవేలు మాదిరిగా ప్రజలను హెచ్చరించుటకు మనం మంచి నమ్మకమైన కాపలాదారులుగా ఉండాలి (యోవేలు 2:1). యేసు యొక్క త్యాగప్రేమ గురించి మనం ప్రజలకు చెప్పాలి మరియు వారి జీవితాలను సిలువ పాదాల వద్ద అప్పగించడానికి వారికి సహాయం చేయాలి. అప్పుడే వారు ప్రభువు యొక్క అంతిమ దినము నుండి రక్షింపబడతారు, మనం ఆ విధంగా చేద్దామా?

– సహెూ.సుధీర్ కుమార్ గడ్డం




తెలంగాణ రాష్ట్రంలో లాక్‌డౌన్‌ను మే 29 వరకు పొడిగించారు.

విశాఖలోని గోపాలపట్నంలో గురువారం ఆర్.ఆర్.వెంకటాపురంలోని ఎల్‌జీ పాలిమర్స్‌లో ఓ భారీ ప్రమాదం చోటుచేసుకోవడంతో 'స్టైరీన్' అనే గ్యాస్ లీక్ అయ్యింది. ఈ ప్రమాదంలో ఇప్పటికే 11 మంది మృతి చెందగా, దాదాపు 200 తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు.

దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 8 మే నాటికి 59,881కు చేరగా 1,990 మంది మరణించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

కరోనాకు జన్యు మార్పిడి ఆధారిత టీకాను రూపొందిస్తున్నట్లు అమెరికాకు చెందిన మసాచ్యూసెట్స్ జనరల్ ఆసుపత్రి తెలిపింది.

ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనం ఈ నెల 11న ప్రారంభం కానుంది. ముందుగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం జవాబుపత్రాలను దిద్దుతారు. ఫలితాల వెల్లడికి సుమారు 25-30 రోజులు పడుతుందని అధికారులు చెబుతున్నారు.



# డా. జాన్ మూడీ – జీవితమంతా ప్రభుతో జోడీ

**సౌవార్తీకరణకు సంబంధించి**
**నేను చూసిన అత్యంత గొప్పవారిలో డా.జాన్ మూడీ ఒకరు**
**– బాబ్ బ్రౌ, మూడీ గారి తోటి స్టాఫ్ వర్కర్ –**

### ఆలోచింపజేసే ప్రశ్నలు

"నేను వెల్లూరు మెడికల్ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతుండగా ఆస్ట్రేలియా నుండి వచ్చిన దంత వైద్యులు డా.జాన్ మూడీ గారు నీకు ప్రభువు వ్యక్తిగతంగా తెలుసా? అని ప్రశ్నించి నాతో దేవుని గురించి, రక్షణ గురించి మాట్లాడారు. తర్వాత నేను దేవుని అంగీకరించాను." అంటారు డా.సరళ ఎలీషా. ఈమె వెల్లూరు క్రిస్టియన్ కళాశాలలో ఇయును ప్రారంభించిన మొదటి విద్యార్థుల్లో ఒకరు. "నేను మద్రాస్‌లో బాచిలర్ ఇన్ టీచింగ్ చేశాను. పరిచర్యలో చురుకుగా పాల్గొనేవాడిని. మద్రాసు ఐసిఇయు ఇంచార్జి గా నియమించబడ్డాను. ఓ రోజు జాన్ మూడీ గారు మద్రాస్ మీదుగా వెల్లూరు నుండి నాగపూర్ కాన్ఫరెన్స్‌కు వెళ్ళుతూ మద్రాస్ ఆఫీస్‌కు వచ్చారు. అదే మొదటిసారి ఆయనను కలవడం. కొద్దిసేపు నాతో మాట్లాడారు. నాగపూర్‌లో క్రొత్త స్టాఫ్‌ను తీసుకోవాలని చర్చ వచ్చినప్పుడు మూడీ గారు నేను మద్రాస్‌లో సత్యీర్తి రావు అనే విద్యార్థిని కలిసాను. ఎందుకో అతనే నా స్మృతి పథంలోనికి వస్తున్నాడు. మనం అతనిని కలిసి ఎందుకు మాట్లాడకూడదు? అని ఇనాక్ గారిని కోరారు. అక్కడవున్న ఇనాక్ గారు, స్టేరేట్ గారు ఎంతో ఆశ్చర్యపోయారు. సత్కీర్తి రావు గారి గురించి ఏమీ తెలియకుండానే మూడీ గారు స్టాఫ్‌గా ప్రపోజ్ చేయడం తనకున్న ఆలోచననే దేవుడు ఈ విధంగా బయలు పరచాడని తెలుసుకున్న ఇనాక్ గారు వెంటనే నన్ను సంప్రదించారు." –కీ.శే.సత్కీర్తి రావు, యుఇఎస్ఐ స్టాఫ్, వీరు భారత దేశంలో మరియు అంతర్జాతీయంగా విద్యార్థుల పరిచర్యలో బలంగా వాడబడ్డారు.

### ఆదర్శవంతమైన పరిచర్య

1948–1949 మధ్య ప్రాంతంలో క్రైస్తవ విద్యార్థుల కొరకు ఒక ఇవాంజిలికల్ యూనియన్ ప్రారంభించాలని కొందరు విశ్వాసులు వెల్లూరు లో ప్రయత్నించసాగారు. ఆ సమయంలో డా.జాన్ మూడీ ఆస్ట్రేలియా నుండి సియంసి వెల్లూరు లో సీనియర్ అధ్యాపకునిగా మరియు ఓరల్ సర్జరీ విభాగాన్ని ప్రారంభించడానికి వచ్చారు. ఆయన విద్యార్థిగా ఉన్నప్పుడే ఐవిసిఎఫ్ (Inter Varisity Christian Fellowship) లో చురుకుగా పనిచేశారు. విశ్వాస విద్యార్థులకు ఆయన బైబిల్ స్టడీస్ క్రమంగా నిర్వహిస్తూ వారిని ఆధ్యాత్మికంగా ప్రోత్సహించేవారు. బలపడిన విద్యార్థులకు సిద్ధాంతాలను బోధించేవాడు. దేవుని వాక్యాన్ని సరిగా అర్థం చేసుకొనుటకు కావలసిన సాహిత్యాన్ని వారికి అందించేవాడు. స్టేరేట్ గారితో కలిసి 'గాడ్ అండ్ క్రియేషన్' అనే విజ్ఞాన చిత్రాన్ని మద్రాసులోని అనేక కళాశాలల్లో ప్రదర్శించారు.

నవంబర్ 1951 లో డా.స్టైరట్ గారు వెల్లూరును దర్శించారు. సౌవార్తిక సమూహంగా ఏర్పడడానికి అక్కడి విద్యార్థులకు స్టైరట్ మరియు జాన్ మూడీ తమ వంతు సహాయ సహకారాలు అందించారు. సైద్ధాంతిక ఆచారాలను విపులంగా చర్చించి, రాజ్యాంగాన్ని రచించి ఆ సమూహానికి ఇవాంజిలికల్

యూనియన్ అనే పేరును స్థిరపరిచారు. ఆ విధంగా యోనా గురుపాదం (ప్రెసిడెంట్), శామ్యూల్ దేవదత్త (ట్రెజరర్), మీనా బిశ్వాస్ (సెక్రటరీ) లతో మొదటి కమిటీ ఏర్పడింది.

దక్షిణ భారత దేశంలో పరిచర్య అభివృద్ధి చెందసాగింది. ఉత్తర భారతదేశంలో కూడా పరిచర్య ప్రారంభించాలనే భారం జాన్ మూడీకి కలిగింది. సెలవుపై కొన్ని దినాలు ఆస్ట్రేలియా వెళ్లి వచ్చిన తరువాత దేవుని చిత్త ప్రకారం వెల్లూరులోని సి.యం.సి లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి 1958లో స్టాఫ్ వర్కర్ గా యుఇయస్ఐ లో చేరారు. మూడీ దంపతులను కలకత్తాకు పరిచర్య నిమిత్తం పంపారు. 1960లో కలకత్తా నుండి ఇద్దరు విద్యార్థులు గౌహతి విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ డిగ్రీలో చేరారు. వారు డాక్టర్ జాన్ మూడీ గారిచే ఎంతో ప్రభావితం చేయబడ్డారు. వారిలో ఒకరు కొహిమా విద్యాశాఖలో డైరెక్టర్‌గా పదవీ విరమణ చెందిన తాలి ఆలింగర్ ఒకరు. జాన్ మూడీ గారు మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్థుల కొరకు కూడా సహవాసాన్ని ఏర్పాటు చేశారు. షిల్లాంగ్‌ను బేస్‌గా చేసికొని ఉత్తర ఈశాన్య ప్రాంతాలలో విద్యార్థి పరిచర్య విస్తరించడానికి పయనీరింగ్ పరిచర్యను చేశారు డా.జాన్ మూడీ. షిల్లాంగ్‌లో నివసిస్తూ అస్సాం, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, బీహార్‌ల పరిచర్య భాద్యతలను చూసుకునేవారు. కలకత్తా (1959) మరియు షిల్లాంగ్ (1960) ఐసిఇయులు ఏర్పడడంలో జాన్ మూడీ గారి కృషి ఎనలేనిది. షిల్లాంగ్‌కు వెళ్ళిన మొదటి వారంలోనే వారు అనేకమంది విద్యార్థులను క్రీస్తు వైపు నడిపించగలిగారు. కొన్ని వారాల తరువాత పరిచర్యలో అభివృద్ధి కనబడసాగింది. 'వికెట్ గేట్' అని పిలువబడే వారి గృహం ప్రస్తుతం నార్త్ ఈస్ట్ -యుఇయస్ఐ ప్రధాన కార్యాలయంగా సేవలందిస్తున్నది. ఎంతో మంది అక్కడ ఆత్మీయంగా జన్మించారు. 'ఒక్కోమారు మూడు వారల పాటు ఇంటి నుండి వెళ్ళలేని పరిస్థితి ఉండేది' అని జాన్ మూడీ వ్రాశారు. ఇతర గ్రాడ్యుయేట్స్ సహాయంతో ఆయన అనేక స్థలాలలో పరిచర్యను అభివృద్ధి చేశారు. వీరికి మరికొందరు మిషనరీలు కూడా పరిచర్యలో సహాయపడ్డారు.

ప్రారంభంలో చర్చి వారు ఇయు పరిచర్యకు సుముఖత చూపలేదు. కాని అనేకుల ప్రార్థనా ఫలితంగా అతి త్వరలోనే వారి దృక్పధాన్ని మార్చు కొన్నారు. ఇంఫాల్, మణిపూర్‌లలో 1963లో పరిచర్య ప్రారంభమయ్యింది. ఆ తరువాత నాగాలాండ్‌కు విస్తరించింది. 1970-71 లో కొహిమాలోని ప్రిన్సిపాల్ ఆఫ్ సైన్స్ కాలేజీలో ప్రేయర్ సెల్ ఏర్పడింది.

మాదక ద్రవ్యాలు, రాజకీయ అనిశ్చితి, తిరుగుబాటు, మెటీరియలిజం మొదలగు సవాళ్ళను ఎదుర్కొంటూ దేవుని సహాయంతో ముందుకు కొనసాగింది నార్త్ ఈస్ట్ - యుఇఎస్ఐ.

## అనుసరణీయమైన మార్గదర్శకత్వం

డా.జాన్ మూడీ యుఇయస్ఐ మొదటి కరదీపిక (హ్యాండ్ బుక్) తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు. ఆస్ట్రేలియా ఐవిసిఎఫ్‌లో, వెల్లూరు, కలకత్తా, షిల్లాంగ్ లలో తన అనుభవాల ఆధారంగా ఆయన పుస్తకాన్ని రాశారు. మెంబర్ షిప్ మరియు మినిట్స్ పుస్తకాలను కుడా అయనే పరిచయం చేశారు. యుఇయస్ఐ మరియు ఇయులు సంస్థాగతంగా స్థిరపడటానికి వారి మార్గదర్శకాలు ఎంతో ఉపయోగపడ్డాయి.

## ముగింపు

ఏప్రిల్ 19, 2020 లో ఆయన ప్రభువు నందు నిద్రించారనే వార్త ఆయన కుమారుని ద్వారా తెలుసుకున్న విశ్వవ్యాప్త యుఇయస్ఐ కుటుంబం ఆ మహనీయుని సేవలను స్మరించుకుంది. నిబద్ధతతో, నిస్వార్థంగా సుదూర తీరాలనుండి వచ్చి మన దేశంలోని విద్యార్థుల రక్షణకై తమ జీవితాన్ని పెట్టుబడిగా పెట్టిన డా.జాన్ మూడీ దంపతులకు మనం ఎంతో రుణపడి ఉన్నాం. వారి కుటుంబానికి ఆదరణ కలగాలని దేవుని ప్రార్థిస్తూ, వారి ఆదర్శాలను పాటిస్తూ పరిచర్యను ప్రతిభావంతంగా చేయడానికి మనమంతా పునరంకితం కావాలని ఆశిస్తున్నాను.

(పై వ్యాసం యుఇయస్ఐ పబ్లికేషన్ విభాగం వారు 40 వ వార్షికోత్సవ సందర్భంగా ప్రచురించిన 'The Spreading Flame', యుఇయస్ఐ-ఎపి సాహిత్య విభాగం వారు 2018లో ప్రచురించిన 'సేవా దీక్ష' మరియు ఇంటర్నెట్ వనరుల ఆధారంగా వ్రాయబడింది)

**- సిస్టర్ రూత్ వినయ్,**
రంగారెడ్డి జిల్లా.



# మే 2020 ప్రార్థనాంశాలు

**ఈస్ట్ తెలంగాణ**
రీజనల్ కో–ఆర్డినేటర్ – సహెూ. వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహెూ. దయాకర్
వరంగల్ – సహెూ. యం. అనీల్
స్టాఫ్: సహెూ. రాజేష్ దాసరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ సహెూ. ఎల్. శ్రీధర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:సహెూ. కె. కిరణ్ కుమార్

**వరంగల్:** బ్రదర్.సుధాకర్ సిస్టర్.అనూష దంపతులకు దేవుడు అనుగ్రహించిన బాబు కొరకై స్తుతించండి
ఇయు స్టూడెంట్స్ కొరకు, వారి కుటుంబ సభ్యుల రక్షణ, బ్రదర్.రామకృష్ణ సహెూదరి స్టడీస్ మరియు ఫ్యూచర్, సిస్టర్.సుధ అనిల్ ఆరోగ్యం కొరకు, బ్రదర్.కీర్తినాద్ కొరకు, గ్రాడ్యుయేట్ కుటుంబాలు మరియు వారి చిల్డ్రన్ కొరకు, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ కొరకు, సిస్టర్.లీనా, సిస్టర్.ఉపేంద్ర, సిస్టర్.సునన్నాల వివాహాలు దేవుని చిత్తంలో జరుగునట్లు ప్రార్థించండి

**జనగాం:** బైబిల్ స్టడీస్ విషయంలో దేవుని కృప, పయనీరింగ్ టీం చొరవ, డిస్ట్రిక్ట్ కమిటీ సహాయ సహకారాల కొరకై స్తుతించండి
ఇబియస్ సెల్స్ బిబియస్‌గా మారునట్లు, క్రమంగా అటెండ్ అగుచున్న స్టూడెంట్స్ కొరకు ప్రార్థించండి

**భూపాలపల్లి:** పరిచర్యలో దేవుని కృప, పరిచర్యలో ఇన్వాల్వ్ అగుచున్న బ్రదర్.శంకర్ కుటుంబం, గడచినా 3 నెలల్లో అవుట్ రీచ్ మినిస్ట్రీలో స్టాఫ్ మరియు డిస్ట్రిక్ట్ కమిటీ ఇస్తున్న సహకారం బట్టి స్తుతించండి

**నరసంపేట:** లోకల్ చర్చ్‌లో కాంటాక్ట్స్ లభించినందుకు స్తుతించండి
చర్చ్ స్టూడెంట్స్ బైబిల్ స్టడీ కొరకు, బ్రదర్.సునీల్ వివాహం నిమిత్తం ప్రార్థించండి

**తొర్రూర్:** దేవుని కృపలో జరుగుచున్న పరిచర్య, సిస్టర్.ఉపేంద్ర సపోర్ట్ బట్టి స్తుతించండి
ఇబియస్ సెల్స్ బిబియస్‌గా మారునట్లు, క్రమంగా అటెండ్ అగుచున్న స్టూడెంట్స్ కొరకు, సిస్టర్.ఉపేంద్ర వివాహం కొరకు ప్రార్థించండి

**స్టేషన్ ఘనపూర్:** బైబిల్ స్టడీస్ విషయంలో దేవుని కృప, పయనీరింగ్ టీం చొరవ, డిస్ట్రిక్ట్ కమిటీ సహాయ సహకారాల కొరకై స్తుతించండి
ఇబియస్ సెల్స్ బిబియస్‌గా మారునట్లు, క్రమంగా అటెండ్ అగుచున్న స్టూడెంట్స్ కొరకు ప్రార్థించండి

**రాంపూర్:** బైబిల్ స్టడీస్ దేవుని కృపలో కొనసాగుచున్నందుకు, బ్రదర్.అరుణ్ ఇన్వాల్వ్మెంట్, డిస్ట్రిక్ట్ కమిటీ ఇస్తున్న ప్రోత్సాహం కొరకై స్తుతించండి
ఇబియస్ సెల్స్ బిబియస్‌గా మారునట్లు, బయోడిగ్రేడబుల్ ఇండస్ట్రీ బ్రదర్.అరుణ్ కొరకు, క్రమంగా అటెండ్ అగుచున్న స్టూడెంట్స్ కొరకు ప్రార్థించండి

**పరకాల్:** స్టూడెంట్స్ కాంటాక్ట్స్ కొరకు, పరిచర్యను ఆటంకపరుస్తున్న చీకటి శక్తులు బంధింపబడునట్లు ప్రార్థించండి

**ఏటూరునాగారం:** దేవుడు పరిచర్యకై ద్వారాలు తెరుచునట్లు, అక్కడి స్టూడెంట్స్‌ని రీచ్ అగునట్లు ప్రార్థించండి

**ములుగు:** గోవిందరావ్ పేట లోకల్ స్టూడెంట్స్ కాంటాక్ట్స్ కొరకు, అక్కడ ఇబియస్ స్టార్ట్ అగునట్లు, బ్రదర్.శంకర్ కుటుంబం నిమిత్తం ప్రార్థించండి

**మహబూబాబాద్:** ఈ దినాలలో దేవుని కాపుదల, జూమ్ యాప్ ద్వారా స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ సహవాసం బట్టి స్తుతించండి
గవర్నమెంట్ హాస్పటల్‌లో పనిచేస్తున్న డా॥.సూర్య కుమారి కొరకు, ఆన్ లైన్ బైబిల్ స్టడీస్‌కు స్టూడెంట్స్ అటెండ్ అగునట్లు, అర్థవంతమైన బైబిల్ స్టడీస్ కొరకై

ప్రార్థించండి

**నార్త్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహెూ. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: అదిలాబాద్ – సహెూ. లూథర్ కింగ్
కరీంనగర్ – సహెూ. డి. రాము
స్టాఫ్: కరీంనగర్ – సహెూ. ఎన్. మోహన్
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : – సహెూ. నెహెమ్యా

**కరీంనగర్:** బ్రదర్. ప్రకాష్ రికవర్ అయినందుకు, పరిచర్యలో దేవుని కృపకై స్తుతించండి
బాయ్స్ హాస్టల్‌లోని ఐసోలేషన్ సెంటర్, గర్ల్స్ మినిస్ట్రీ, కమిటీ మెంబర్స్ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, పయనీరింగ్ కాలేజీలు(హార్టీకల్చర్, పాలిటెక్నిక్), గ్రాడ్యుయేట్స్ కుటుంబం మరియు పరిచర్యను బాలెన్స్ చేయునట్లు, అందరి ఆత్మీయ అభివృద్ధి నిమిత్తమై ప్రార్థించండి

**వెస్ట్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహెూ. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహెూ. జి. మహారాజ్
మెదక్ – సహెూ. పి. నరేంద్ర
స్టాఫ్: కామారెడ్డి – సహెూ. కె. రవికుమార్
సంగారెడ్డి – సహెూ. సి. హెచ్. ప్రభాకర్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్ –సహెూ. డి. సుధాకర్

**సిద్దిపేట:** దేవుని కృపను బట్టి ఆన్‌లైన్‌లో జరుగుచున్న స్టూడెంట్స్ బైబిల్ స్టడీ, ఇజియఫ్ బట్టి స్తుతించండి
అందరి ఆరోగ్యం, స్టూడెంట్స్ ఎగ్జామ్స్ నిమిత్తం ప్రార్థించండి

**సెంట్రల్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహెూ. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహెూ. వై సత్యవేలు
రంగారెడ్డి – సహెూ. సి. శ్రీకాంత్
స్టాఫ్: హైదరాబాద్ – సహెూ. కె. గాబ్రియేల్
రంగారెడ్డి – సహెూ. జి. సందీప్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్స్: వికారాబాద్ – సహెూ. సి హెచ్ నాగరాజు
హైదరాబాద్ – సహెూ. రాజ్ కుమార్
గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి
సహెూ. బి. రామకృష్ణ, హైదరాబాద్

**వికారాబాద్:** వన్ డే రిట్రీట్‌కు అటెండ్ అయిన 5 డెలిగేట్స్ కొరకు, వికారాబాద్ పరిచర్యలో దేవుని కృపను బట్టి స్తుతించండి
బ్రదర్. నాగరాజు, బ్రదర్. వెంకట్ ఆరోగ్యం కొరకు, అందరూ దేవునితో చక్కని సహవాసం కలిగి ఉండునట్లు ప్రార్థించండి

**బిహెచ్ఇఎల్:** ఈ విపత్తులో దేవుని కాపుదల, అన్‌లైన్ ఇజియఫ్, ప్రేయర్స్ కొనసాగుచున్నందుకు, అందుబాటులో ఉన్న టెక్నాలజీ బట్టి స్తుతించండి
స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ దేవుని సన్నిధిలో ఎక్కువ సమయము గడుపునట్లు, బైబిల్ స్టడీస్ అన్‌లైన్లో కొనసాగునట్లు, సిస్టర్. విజయ మరియు సిస్టర్. అనితల సుఖప్రసవం కొరకు, బ్రదర్. ఓబులపతి ఆరోగ్యం కొరకు, స్టూడెంట్ సాయి శ్రీ యొక్క తల్లిగారి ఆరోగ్యం, స్టూడెంట్ ప్రైసీ యొక్క తండ్రి గారి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి

**సనత్ నగర్:** గడిచిన సంవత్సరం మినిస్ట్రీ అంతటిలో దేవుని నమ్మకత్వాన్ని బట్టి స్తుతించండి
నూతన కమిటీ, బ్రదర్స్ విశాల్, రామకృష్ణ, గోపాల్, సురేశ్, సాల్మన్‌ల వివాహం నిమిత్తం ప్రార్థించండి

**కూకట్‌పల్లి:** అందరికి దేవుడు ఇచ్చిన కాపుదల, అన్‌లైన్‌లో క్రమంగా జరుగుచున్న ప్రేయర్స్, సిస్టర్. సౌజన్య ఎంగేజ్మెంట్, బ్రదర్. రామకృష్ణ యుఎస్ నుండి క్షేమంగా వచ్చినందుకై స్తుతించండి
బైబిల్ స్టడీస్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం మరియు సెటిల్మెంట్, గ్రాడ్యుయేట్స్ తమ స్టూడెంట్స్‌ని మెంటర్ చేయునట్లు, స్టూడెంట్స్ మధ్య నూతన విధానాలలో పరిచర్య చేయునట్లు, రానున్న విద్యా సంవత్సరంలో పరిచర్య, సిస్టర్. గ్రేస్ తల్లి గారు పూర్తిగా కోలుకొనునట్లు, నూతన కమిటీ, స్టూడెంట్స్ ఎగ్జామ్స్ ప్రిపరేషన్ కొరకు ప్రార్థించండి

**ఓయు:** బ్రదర్. పీటర్ ఆత్మీయ ఎదుగుదల కుటుంబ రక్షణ కొరకు, సిస్టర్. సుజాత కుటుంబ రక్షణ మరియు దేవుని చిత్తంలో వివాహం నిమిత్తం, బ్రదర్. సజ్జన్ కుటుంబం కాపుదల కొరకు, బ్రదర్. జాన్సన్ కుటుంబం కొరకు సహాయం చేస్తున్న ఆంటీ యాదమ్మ కొరకు, స్మార్టీ ఆరోగ్యం, గిఫ్టీ ఆరోగ్యం మరియు స్టడీస్ వరకు, గ్రాడ్యుయేట్స్ అందరు జాబ్ మరియు మినిస్ట్రీని బాలెన్స్ చేయునట్లు ప్రార్థించండి

**బోయినపల్లి:** బ్రదర్. ప్రసాద్ యొక్క కుమార్తె, బ్రదర్. సుబ్బారావు సిస్టర్. జాస్మిన్ యొక్క కుమార్తె ఆరోగ్యం బట్టి బోయినపల్లి ఇజియఫ్ రెండుగా

(కొంపల్లి మరియు బోయినపల్లి)విభజించడానికి దేవుడు చూపించిన కృపను బట్టి, కొంపల్లి కొత్త ఇజియఫ్ కమిటీని బట్టి స్తుతించండి

బ్రదర్ డేవిడ్ సురేష్ మరియు డాలి దయానాల యొక్క కుమారుల ఆత్మీయ జీవితం కొరకు, సిస్టర్.ఉమారాణి మినీ ప్రాజెక్ట్ కొరకు, బ్రదర్.నరేష్ ఎంటెక్ ప్రాజెక్ట్ కొరకు, సిస్టర్.శ్వేత సేఫ్ డెలివరీ కొరకు ప్రార్థించండి

**సౌత్ తెలంగాణ**

రీజనల్ కో-ఆర్డినేటర్: సహెూ. వెంకన్న

డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహెూ. సి.హెచ్. రాబర్ట్

మహబూబ్‌నగర్ - సహెూ. వెంకస్వామి

స్టాఫ్: మహబూబ్‌నగర్ - సహెూ. ఓబులేసు

నల్గొండ - సహెూ.యన్. శ్రీనివాస్

గ్రాడ్యుయేట్ హెల్పర్:-సహెూ. జి. దేవేందర్, గద్వాల్

**జడ్చర్ల:**దేవుడు ఇప్పటి వరకు కోవిడ్ -19 నుండి కాపాడుతూ పోషిస్తున్నందుకు స్తుతించండి


విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్‌ల ఆత్మీయ నిలకడ కొరకు, ఔట్ గోయింగ్ స్టూడెంట్స్ ఎంకన్న, శరత్‌ల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి

**కొత్తకోట:**రానున్న విద్యా సంవత్సరంలో పరిచర్య ,అవుట్ గోయింగ్ స్టూడెంట్  సిస్టర్.భార్గవి కెరీర్ మరియు మినిస్ట్రీ, న్యూ స్టూడెంట్స్ పరిచర్యలో స్టెబిలైజ్ అగునట్లు, సిస్టర్.హేమలత రక్షణ కొరకు స్తుతిస్తూ ఆమె కుటుంబం మరియు స్టడీస్ కొరకు ప్రార్థించండి

**కోదాడ:**కరోనా వైరస్ నుండి కాపుదల, జరుగుచున్న ఎఫెక్టివ్ ప్రేయర్స్ బట్టి స్తుతించండి

బ్రదర్.జోసఫ్, సిస్టర్.పావని, సిస్టర్.శైలజ వివాహాలు దేవుని చిత్తంలో జరుగునట్లు, బ్రదర్.రాజు కెరీర్, సిస్టర్.మహిమ డెలివరీ మరియు కుమారుడు జాన్‌బట్ కొరకు, బ్రదర్.కొండలరావ్ మరియు సిస్టర్.హేమలత కుటుంబం కొరకు, బ్రదర్.సంజీవరావ్ మరియు సిస్టర్.త్రివేణిలకు దేవుడు అనుగ్రహించిన బిడ్డ నిమిత్తం, బ్రదర్.నాయుడుబాబు మరియు సిస్టర్.సుష్మ కుటుంబం, సీనియర్ అడ్వయిజైర్ కుటుంబం, నూతన ఇయు మరియు ఇజియఫ్ కమిటీ ఇయర్ ప్లాన్ నిమిత్తం ప్రార్థించండి

# పుస్తక పరిచయం




**Book Title : Be A People Person**

**Author: John C Maxwell**, New York Times bestselling Author of developing the leader with in you..He is the founder of INJOY, a leadership development institute dedicated to helping leaders reach their potential in both the Christian and secular worlds. A popular speaker and he speaks nationally and internationally on subjects such as leadership, church growth and attitude. Some of his other books are The winning attitude: your key to personal success, Developing the Leader with in you and Developing leaders around you.

**No. of pages: 156**

**Publishers: Good Shepherd Books, Hyderabad**

**Cost : Rs. 175/-**

# లైబ్రరీ



ప్రతి తరములో ఆ తరపు అవసరాలను తీర్చేది ఒక సమర్ధవంతమైన నాయకత్వమే. అందరూ నాయకులుగా ఉండగలరు కాని ప్రభావవంతమైన నాయకులుగా తోటి వారి మనస్సులపై, సంఘము మరియు సమాజముపై చెరగని ముద్ర వేసేవారు చాలా తక్కువ మంది మాత్రమే ఉంటారు. ప్రభావవంతమైన నాయకుని లక్షణాలను ఈ పుస్తకము వివరిస్తుంది మరియు అన్ని వనరుల కంటే చాలా ప్రశస్తమైన వనరు (resource) అయిన ప్రజలను ప్రభావితము చేసి వారిలోని సామర్థ్యాన్ని వెలికి తీసే దైవిక నాయకత్వపు తర్ఫీదు నిచ్చే గ్రంధాలయం ఈ పుస్తకము.

ఈ పుస్తకములో మొత్తం 11 అధ్యాయాలు ఉన్నవి. విషయ సూచికలోని ప్రతి అధ్యాయపు సూచనలే పుస్తకము యొక్క విలువను తెలియజేస్తాయి. పుస్తకాన్ని చదువుట ప్రారంభించిన ప్రతివారు తమను తాము పరిశీలించుకోకుండా ప్రక్క పేజికి వెళ్ళలేరు. క్రైస్తవ నాయకత్వపు విలువలను వ్యక్తిగతముగా అలవర్చుకోవడం మరియు ఇతరులను ప్రభావితము చేసి వారిని అభివృద్ధిచేయడం అను రెండు ప్రాముఖ్యమైన అంశాలు ఎంతో సవివరముగా ఈ పుస్తకమునందు వివరించబడినాయి.

క్షమాపణ, ఇతరుల అభిప్రాయాలను, సమస్యలను వినడము, ఇతరులను ప్రోత్సహించడము, వారిని అర్థము చేసుకోవడము, వారిలోని సామర్థ్యమును వెలికి తీయడము, క్లిష్టమైన పరిస్థితులు మరియు క్లిష్టమైన వ్యక్తులతో కలిసి పని చేయడము, ఒక నాయకుడు తనలోని సామర్థ్యాన్ని పెంచుకోవడము మరియు ఇతరులలోని సామర్థ్యాన్ని పెంచడము, ఆశించిన ఫలితాలను సాధించడము, గుంపును నడిపించే సామర్థ్యాని పెంచుకోవడము, దాతృత్వము, చేతలలో నిలకడ, ఇతరుల మనసులను కరిగించే భావ వ్యక్తీకరణ, ఇతరుల వ్యక్తిత్వములో తొంగి చూసి వారిని అర్థము చేసుకోవడము, దేవునితో నాయకుని సత్సంబంధము, ప్రాధాన్యతలు సరిగా ఏర్పరచుకోవడము మరియు తన గుంపులోని భిన్న వ్యక్తిత్వాలతో కలసి పని చేయడము లాంటి అతి ప్రాముఖ్యమైన విషయాలు వివరించబడినవి.

నాయకునిగా ఉండడమంటే వ్యక్తులతో కలసి పనిచేయడము. ఇతరులతో కలసి పని చేస్తున్నప్పుడు లేదా వారిని నడిపిస్తున్నప్పుడు వారితో గల సంబంధము ఒక నాయకుని నిర్మించవచ్చు లేదా నాశనము చేయవచ్చును, మనుష్యుల హృదయాలను గెలిచే నాయకునిగా ఉండగలిగినప్పుడు నా దగ్గర గల ఉత్పత్తి (product-15%) కంటే మనుష్యులే (people-85%) ఎక్కువ శాతము నా విజయాన్ని నిర్దేశిస్తారు అను మాటలు వ్యక్తిగతముగా నన్ను పురికొల్పాయి.

సమిష్టి నాయకత్వమును ఒక మౌళిక విలువగా కలిగిన మన యు.ఇ.యస్.ఐ పరిచర్యలో సమర్ధవంతమైన మరియు తోటి విశ్వాసులను ఆకర్షించి, వారిని అన్ని రీతులలో అభివృద్ధి చేయగల నాయకులను తయారుచేయు దిశలో ఈ పుస్తకము ఎంతో సహాయపడునట్లు ప్రభువు మనకు సహాయము చేయును గాక! ఆమెన్.

– సహో.రవి కుమార్, స్టాఫ్ ఆర్మూర్





# కరోనా విపత్తులో విశ్వాసి స్పందన

ఏమైంది ప్రపంచానికి? ఏమైంది ప్రపంచానికి?
ఏమైందో తెలుసుకునే లోపే జరగరాని ఘోరం జరిగింది. ప్రపంచాన్ని చుట్టేసింది కరోనా వైరస్. ఏమైందో తెలుసుకునే లోపే మరణ మృదంగం మోగిస్తోంది. యుద్ధాలు దేశాల సరిహద్దులను చెరిపివేస్తాయి కానీ కంటికి కనిపించని ఒక వైరస్ దేశాల సరిహద్దులను మూసివేసింది. ప్రతి వంద సంవత్సరాలకు ఒక సంక్షోభాన్ని మానవుడు మనుగడ కోసం ఎదుర్కొంటున్నాడని చరిత్ర చెబుతుంది. ఉప్పెనలా విరుచుకుపడి జనజీవనాన్ని స్తంభింపజేసింది కరోనా. సూక్ష్మాతి సూక్ష్మమైన వైరస్ వివిధ రూపాలు మార్చుతూ మానవుని ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ ఎదురునిలిచి పోరాడుతుంది. ఆస్తి, అంతస్తు, ఉద్యోగం, అధికారం, కీర్తి ప్రతిష్టలు, పదవులు, జ్ఞానం, నైపుణ్యం ఏవి ఈ విపత్తు నుండి మానవుని తప్పించ లేకపోతున్నాయి. చిన్న, పెద్ద, ధనిక, పేద, జాతి, రంగు, మతం, కులం, భాష, సరిహద్దులు భేదం లేక అందరికి సోకుతుంది. ఆర్థికంగా వృద్ధి చెందిన అగ్రరాజ్యాలన్ని సైతం గడగడలాడిస్తోంది. వారికున్న జ్ఞానం విజ్ఞానంతో ప్రమాదాన్ని ముందే పసిగట్టలేక పోయారు. వారికున్న సాంకేతికతతో ఆపద నుండి కాపాడలేక పోతున్నారు. వారికున్న అణ్వాయుధాలతో రక్షించుకోలేక ప్రాణాలతో పోరాడుతున్నారు

కరోనా కారణంగా దేశాలన్నీ ఎయిర్ లైన్స్, మార్కెటింగ్, స్పోర్ట్స్, హొటల్స్, షిప్పింగ్, రవాణా, ఆటో మొబైల్స్ ఆహారం, ఐటీ, వెండితెరలు, రెస్టారెంట్స్, స్టాక్ మార్కెట్స్, తయారీ పరిశ్రమలు ఇలా అన్నింటి ఆర్థిక వ్యవస్థలు తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నాయి. దేశాలన్నింటికీ ఎంతటి విపత్కర పరిస్థితి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఎన్ని కఠిన నిబంధనలు అమలు చేసినా వైరస్ వ్యాప్తి రోజురోజుకు విజృంభిస్తుంది.

...ఏమైంది సమాజానికి? ఏమైంది సమాజానికి?
కోపం, అసూయ, ఈర్ష్య, ద్వేషం, అహంకారలతో నిండిన ఈ సమాజంలో ప్రక్కవారి గూర్చి ఎప్పుడూ పట్టించుకోని వారు ఇప్పుడు ప్రక్కవారు బాగుండాలని కోరుతున్నారు ఇందుకేనేమో! ఎదుటివారి క్షేమాన్ని ఎప్పుడూ కోరని వారు తనచుట్టూ ఉన్నవారి క్షేమాన్ని కోరుతున్నారు ఇందుకేనేమో!

*ఉరుకుల పరుగుల జీవితానికి కళ్లెం వేసింది కరోనా*
*మనిషి మరణించేటప్పుడు ఈ లోకంలో ఏవి అక్కరకు రావని తెలిపింది*
*తన జీవితాన్ని గూర్చి ఆలోచించుకునేలా చేసింది కరోనా*
*సాటి మనుష్యులకు సాయం చేయాలనే దైవ నియమాన్ని నేర్పింది*

ప్రపంచమంతా భయాందోళనతో దీని నుండి బయటపడే మార్గం కోసం ప్రయత్నిస్తున్నారు. అధికారులు డబ్బు కన్నా ప్రజల ప్రాణాలు ముఖ్యమని కాపాడాలని ప్రయత్నిస్తున్నారు.

...ఏమైంది ప్రపంచానికి? ఏమైంది ప్రపంచానికి?
నాకు మాత్రం ఒకటి అర్థమవుతుంది. ఈ దేశాలన్నీ ఏదో అవసరతలో ఉన్నాయని. ఆ అవసరత ఏమై ఉంటుంది? ఆ అవసరతను తీర్చేది ఎవరు? నాకు మాత్రం ఒకటి అర్థమైంది, దేశాలన్నీ మార్పు కోరుతున్నాయి. ఆ మార్పు ఎన్ని రోజులు? ఈ లాక్‌డౌన్ వరకేనా? కానీ దేవుడు వారి హృదయాలలో శాంతి, సమాధానం ఇవ్వాలని కోరుతున్నాడు. కొందరిని కోల్పోతే గాని మార్పు అవసరమని గుర్తించలేని స్థితిలో ఉన్నారు.

### 1.విశ్వాసి ప్రతిస్పందన

విశ్వాసులంగా ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో మనల్ని దేవుడు ఉంచాడు. మన జీవిత అనుభవంలో కొన్ని భయానక పరిస్థితులను దేవుడు కల్పించినప్పుడు విశ్వాసిగా మనం ఎలా ప్రతిస్పందిస్తున్నాం?

యేసు మరియు శిష్యులు సముద్రంలో ప్రయాణిస్తున్నప్పుడు శిష్యులకు ఎదురైనా పరిస్థితి ఇలాంటిదే (మార్కు 4: 35-41). ఒక్కసారిగా తుఫాను వచ్చినప్పుడు శిష్యులు భయపడ్డారు. యేసు గాలిని గద్దించి సముద్రం నిశ్శబ్దంగా

ఉండమని మాట మాత్రం చెప్పిన వెంటనే ఆగిపోయింది. ఇక్కడ మనం రెండు విషయాలను అర్థం చేసుకోవచ్చు.

1. సముద్రం మీద గాలి తుఫానును గద్దించాడు
2. శిష్యుల హృదయాల్లోని భయాన్ని, అవిశ్వాసాన్ని గద్దించాడు

మనం కూడా ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు భయం, ఆందోళన కలిగి, విశ్వాసం సన్నగిల్లే అవకాశం లేకపోలేదు. మనలో ప్రతి ఒక్కరికి భయం అనేది ఏదో ఒక సందర్భంలో ఎదురయ్యే ఒక అనుభవం. కొందరు మాకు భయం లేదు అని పైకి అంటున్నా మరీ ఎక్కువగా భయపడేది వారే అని చాలా సందర్భాలలో చూస్తుంటాం.

*"భయం ఉన్న చోట విశ్వాసం నిలువదు. విశ్వాసం ఉన్న చోట భయం ఉండకూడదు"*

1. ఈ సంఘటనను బట్టి రెండు విషయాలు అర్థం చేసుకోవాలి.

జీవితంలో ఎదురయ్యే తుఫాను వంటి పరిస్థితులను విశ్వాసం ఆపలేదు కానీ విశ్వాసం కలిగిన వారు ఆ పరిస్థితులను ఎదుర్కోవడంలో వ్యత్యాసం ఉంటుంది.

2. వాస్తవానికి శిష్యులు భయపడాల్సిన పని లేదు ఎందుకంటే యేసు ప్రభువు వారితో కూడా ఉన్నాడు. ఈ సృష్టిలో జరిగే ప్రతి కార్యం దేవుని జ్ఞానం చొప్పున, ఆయన కనుసన్నల్లో, సమస్తం ఆయన అనుమతితో, ఆయన ప్రణాళిక ప్రకారం జరుగుతుంది. అంటే ఆయన సార్వభౌమ అధికారం క్రింద ఈ సృష్టి అంతా నడిపించబడుతుంది. ప్రతీది ఆయన చేతుల్లో ఉంది. కాబట్టి విశ్వాసంగా దేవుడు మనకిచ్చిన వాగ్దానాలను బట్టి, ఆయన చిత్తాన్ని మన జీవితంలో జరిగించమని ప్రార్థించాలి.

## 2. విశ్వాసి స్వపరీక్ష

సృష్టికర్తయైన దేవునికి ప్రతి ఒక్కరి పట్ల ఒక ప్రణాళిక ఉంది. మన జీవితం పట్ల ఆయన ఉద్దేశ్యంను తెలుసుకుని నెరవేర్చబడుటకు పరిశుద్ధాత్ముని కార్యం మన జీవితాలలో జరగనివ్వాలి. ఈ లాక్‌డౌన్ సమయంలో వ్యక్తిగతంగా ఆత్మపరిశీలన చేసుకొనుటకు మన స్థితిని గుర్తెరుగుటకు దేవుడిచ్చిన గొప్ప అవకాశం.

ఈ పరిస్థితుల్లో నాయకులంగా పరిచర్య ఎలా చెయ్యాలనే ఆందోళన చెందుతూ ఉంటాం. ఎన్నో ప్రణాళికలు చేస్తుంటాం. దేవుడు మనం ఏమి నేర్చుకోవాలని ఆశిస్తున్నాడు? యేసు, ఆయనకు ఇష్టమైన శిష్యులను పిలిచి 12 మంది శిష్యులను ఏర్పాటు చేసుకున్నాడు (మార్కు 3:13-15). వారిని దేనికోసం నియమించాడు అంటే

1. ఆయనతో కూడా ఉండుటకు (జీవితం)
2. సువార్తను ప్రకటించుటకు (పరిచర్య)

ఆయన శిష్యులంగా, నాయకులంగా ఆయనతో కూడా ఉండుట కంటే పరిచర్య కోసం పరిగెత్తుటకు ఆరాటపడుతుంటాం. మొదట మన జీవితం ఆ తర్వాత పరిచర్య. మనం చేసే పరిచర్య కన్నా మన వ్యక్తిగత జీవితం చాలా ప్రాముఖ్యమైనదని దేవుడు చెప్తున్నాడు.

- వ్యక్తిగతంగా హృదయపూర్వకంగా దేవుని ఆరాధించాలని ఆయనతో సహవాసం కలిగి ఉండాలని సమీపంగా జీవించాలని ఆత్మీయంగా అభివృద్ధి చెందాలని పరిశుద్ధాత్మ సన్నిధి మనము అనుభవించాలని దేవుడు ఆశిస్తున్నాడు.
- మన వ్యక్తిగత జీవితం సరిగా ఉంటే పరిచర్య గూర్చి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- మన మాటలను, క్రియలను, వ్యక్తిగత ఆధ్యాత్మిక జీవితాన్ని మొదట దేవుడు, మన చుట్టూ ఉన్నా మన
- సమాజం మనల్ని గమనిస్తూ ఉంటుంది. పొంతన లేని జీవితం ఉంటే ఆయనకు సాక్ష్యలంగా ఎలా జీవిస్తాం?
- సమాజంలో మార్పు, పరివర్తన కంటే ముందు మనలో ఆ కార్యం కార్యరూపంలోకి రావాలి

  సువార్త అందించలేని ఈ పరిస్థితుల్లో మన జీవితమే సమాజంలో మార్పు/పరివర్తనకు మార్గదర్శకం అవ్వాలి. ఆ పరివర్తన మొదట నాలో, నీలో నుండి ఆరంభ అవ్వాలి.
- Sanitizer - Repent అని, Mask - Don't pretend అని, Distance - Restore with God అని కరోనా క్రైసిస్ లో గుర్తు చేస్తున్నాయి.
- మనకున్న సామర్థ్యాలను బట్టి మనల్ని మనం ఎక్కువగా, తక్కువగా ఆలోచించుకోకుండా ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ మెప్పును కోరేవారుగా కాకుండా ఉప్పు వలె జీవిద్దాం
- మనం రక్షించబడిన తొలి దినాలను జ్ఞప్తికి తెచ్చుకుందాం. క్వయిట్‌టైం, పిబియస్, వ్యక్తిగత ప్రార్థన ఏమైనా తగ్గుతుందేమో సరిచేసుకుందాం.
- మన స్థితిని గుర్తించి, ఉన్న స్థితి నుండి ఉన్నతమైన స్థితికి చేరాలని దేవుని ప్రణాళిక. 2 పేతురు 3:12 ప్రకారం పరిశుద్ధమైన ప్రవర్తన, భక్తితో ఎంతో జాగ్రత్తగా ప్రభువు రాకడ కోసం కనిపెడుతూ జీవిద్దాం.

– సహోదరి. బ్యూలా హరిబాబు,
వరంగల్

జీవిత గాథ



# ఆస్వాల్డ్ చాంబర్స్

## (1874-1917)

## ‘ఆయన అత్యున్నతకు నా అత్యంతము’

“We tend to use prayer as a last resort, but God wants it to be our first line of defense. We pray when there’s nothing else we can do, but God wants us to pray before we do anything at all.

Most of us would prefer, however, to spend our time doing something that will get immediate results. We don’t want to wait for God to resolve matters in His good time because His idea of ‘good time’ is seldom in sync with ours.”

**- Oswald Chambers**

ఆస్వాల్డ్ చాంబర్స్ స్కాట్లాండ్ దేశానికి చెందిన బైబిల్ బోధకుడు మరియు సౌవార్తికుడు. ఆయన రచనల సంపుటి ‘My utmost for His highest’ ఎంతో ప్రఖ్యాతి గాంచింది. దేవుని కొరకు మన జీవితాలను సమర్పించుకునే ఆధ్యాత్మిక సవాలును ఆస్వాల్డ్ తన ప్రసంగాలలో వివరించాడు.

### బాల్యము మరియు విద్యాభ్యాసము

స్కాట్లాండ్‌లోని అబెర్డీన్ నగరంలో ఒక భక్తి గల కుటుంబంలో జన్మించాడు. అక్కడి బాప్టిస్ట్ సంఘంలో అతని తండ్రి క్లారెన్స్ చాంబర్స్ పనిచేసేవాడు. ఆయన కొంతకాలము హెూమ్ మిషన్స్ సువార్తికునిగా స్టాఫోర్డ్ షైర్ మరియు పెర్త్ నగరాలలో పనిచేశాడు. 1889 లో లండన్ లో బాప్టిస్ట్ సంఘం తరపున ట్రావెలెన్ సెక్రటరీగా నియమింపబడ్డాడు. ఆస్వాల్డ్ కుటుంబంతో పాటు ఈ ప్రదేశాలలో పెరిగాడు. 16 సంవత్సరాల వయస్సులో బాప్తిస్మం తీసుకొని ‘రే లేన్’ బాప్టిస్ట్ సంఘంలో సభ్యునిగా ఎంచబడ్డాడు. యౌవ్వనస్తునిగా ఉన్నప్పుడు కూడా ఆస్వాల్డ్ ఎంతో ఆత్మీయంగా ఉండేవాడు. స్థానికంగా ఉన్న లాడ్జీలలోని పేదవారికి సువార్తను ప్రకటించేవాడు. ఆయనకు సంగీతం మరియు చిత్రలేఖనం పట్ల ఎంతో మక్కువ ఉండేది. కనుక వాటిని సాధన చేసేవాడు. 1893 నుండి 1895 వరకు రాయల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అని పిలువబడుచున్న నేషనల్ ఆర్ట్స్ ట్రెయినింగ్ స్కూల్ నందు చదివాడు. తరువాత ఎడిన్ బర్గ్ విశ్వవిద్యాలయము నందు మరో రెండు సంవత్సరాలు విద్యను కొనసాగించాడు. అక్కడి పాస్టర్ అలెగ్జాండర్ వైట్ యొక్క బోధలకు ప్రభావితుడై పరిచర్య యొక్క పిలుపును అందుకున్నాడు. అతడు గ్లాస్గో కు సమీపంలో గల డ్యునాన్ కాలేజీలో చేరి వేదాంత విద్యను అభ్యసించాడు. అది రెవ. డంకన్ మెక్‌గ్రెగర్ చే స్థాపించబడిన కళాశాల. చాంబర్స్ అక్కడనే ఆ తరువాత అధ్యాపకునిగా మరియు అడ్మినిస్ట్రేషన్ విభాగాలలో కూడా పనిచేశాడు.

### పరిశుద్ధ ప్రచారకుడు

“Holiness, not happiness, is the chief end of man.”

డ్యునాన్ కళాశాలలో అధ్యాపకునిగా ఉన్నప్పుడు ఆయన పెంతెకోస్తు ప్రార్థనా సమావేశాన్ని స్థాపించిన రిచర్డ్ రీడర్ హారిస్ అనే ప్రముఖ న్యాయవాదిచే ఎంతో ప్రభావితుడయ్యాడు. 1905 లో రీడర్ ఆస్వాల్డ్ చాంబర్స్ ను ఒక పరిశుద్ధ ప్రచారకునిగా తన సంస్థలోని వారికి పరిచయం చేశాడు. చాంబర్స్ జపాన్ నుండి వచ్చిన జూజీ అనే వ్యక్తితో కలిసి అమెరికా దేశము మీదుగా జపాన్ దేశానికి వెళ్ళాడు. ఆస్వాల్డ్ చాంబర్స్ ప్రపంచ సౌవార్తీకరణ పట్ల ఎంతో ఆకర్షితుడయ్యాడు. 1907 లో ఒక సెమిస్టర్ గాడ్స్ బైబిల్ స్కూల్‌లో, సిన్ సినాటి హెూలినెస్ సంస్థలో మరికొన్ని నెలలు ఓరియంటల్ మిషనరీ సొసైటీ సహస్థాపకుడైన ఛార్లెస్ కౌమాన్ వద్ద పనిచేశాడు.

ఆ సంవత్సరాంతంలో బ్రిటన్‌కు వచ్చి హెూలీనెస్ మూవ్ మెన్ట్ ను స్థాపించాడు. క్రొత్త శాఖను ప్రారంభించేటప్పుడు కొందరు వ్యతిరేకించినప్పటికీ అతడు పరిశుద్ధ బాప్తిస్మాన్ని విశ్వసించాడు.

## బైబిల్ కళాశాలను స్థాపించుట

1911 లో చాంబర్స్ గ్రేటర్ లండన్‌లోని క్లాప్ హామ్ కామన్ అనే స్థలంలో బైబిల్ ట్రైనింగ్ కళాశాలను స్థాపించాడు. చాంబర్స్ తన కళాశాలలో వయస్సు, చదువు మరియు స్థాయి భేదం లేకుండా అవసరం అయిన ప్రతి ఒక్కరు విద్యనభ్యసించడానికి అవకాశం కల్పించాడు. ద్రవ్యము, వస్త్రము, భోజనము అడిగిన ప్రతివారికి అందజేశాడు. 1911 నుండి 1915 వరకు 106 మంది ఆశ్రమ విద్యార్థులు కాలేజీలోనే నివాసం ఉంటూ వేదాంత విద్యను అభ్యసించారు.సంవత్సరానికంతా 40 మంది విద్యార్థులు మిషనరీ పరిచర్యకు వెళ్లారు.

## వైఎంసిఎ చాప్లిన్ గా పరిచర్య

"We have to pray with our eyes on God, not on the difficulties."

1915వ సంవత్సరంలో మొదటి ప్రపంచ యుద్ధం తరువాత చాంబర్స్ తన బైబిల్ కళాశాల తరగతులను ఆపివేసి వైఎంసిఎలో కాపరిగా ఉండటానికి అంగీకరించాడు. అతడిని ఈజిప్టులోని కైరోలో జైటూన్ (Zeitoun) అనే ప్రదేశంలో గల ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్ మిలటరీ దళాలకు బోధకునిగా పరిచర్య చేయుటకు పంపారు.ఆ మిలటరీ దళాల వారు ఆ తరువాత గాలిపోలి(Gallipoli) యుద్ధంలో పాల్గొన్నారు. చాంబర్స్ అక్కడి మిలటరీ మరియు వైఎంసిఎ లో ఆధ్యాత్మిక బోధనలకే పరిమితం కాకుండా కైరోలోని వ్యభిచార గృహాలకు కూడా సాంఘిక సేవలు చేయడం ప్రారంభించాడు. అతడు వైఎంసిఎ నందు సాంస్కృతిక కార్యక్రమాలను, చలన చిత్ర ప్రదర్శనలను నిలిపివేశాడు. అతని చర్యలను కొందరు విమర్శించారు. సైనికులు వైఎంసిఎ కు దూరం అవుతారని భావించారు వారంతా. కాని త్వరలోనే చెక్కతో నిర్మించబడిన అతని గృహం సైనికులతో నిండిపోవడం ప్రారంభమయ్యింది. అతని ఆధ్యాత్మిక బోధనలు ఎంతో ఆకట్టుకునేవిగా ఉండేవి. అతడు వచ్చిన వారందరికి ఉచితంగా అల్పాహారాన్ని అందించేవాడు. ఇది వైఎంసిఎ నిబంధనలకు వ్యతిరేకంగా ఉండేది. వారు అల్పాహారాన్ని సైనికులకు అమ్మాలని సూచించారు. కాని చాంబర్స్ వారి నుండి డబ్బు వసూలు చేయడం తగదని భావించాడు. విరాళాలు సేకరించడానికి ఒక కానుకల పెట్టెను అతడు ఏర్పాటు చేశాడు.

## వివాహం మరియు కుటుంబం

"Faith is deliberate confidence in the character of God whose ways you may not understand at the time"

1908 లో ఆస్వాల్డ్ అమెరికా దేశానికి బయలుదేరిన నౌకలో గెర్ట్రుడ్ హాబ్స్ (Gertrude Hobbs) అను ఒక క్రైస్తవ యువతిని కలిసాడు. రెండు సంవత్సరాల తరువాత వారి వివాహం జరిగింది. ఆమెను తన ప్రియమైన శిష్యురాలు లేదా బిడి (Beloved Disciple) అని ఆయన పిలిచేవాడు. ఆ తరువాత బిడ్డీ అనునది ఆమె వ్యావహారిక నామం అయ్యింది. వివాహానంతరం వారు 'హెూలినెస్ కాంప్స్' లో నాలుగు నెలల పాటు అమెరికా దేశంలో ఉండి పరిచర్యలో కలిసి పాల్గొన్నారు.

చిన్నతనంలో చదువులో చురుకుగా ఉండే బిడ్డీ తరచూ బ్రాంకైటిస్ వ్యాధికి గురవుతూ పాఠశాల తరగతులకు అటెండ్ కాలేకపోయింది. ఆమె చివరకు సెక్రెటేరియట్ కోర్సు చేసి స్టెనో గ్రాఫర్ గా నిపుణత సాధించింది. ఆమె నిముషానికి 250 పదాలను నోట్ చేసికొని సుమారు 150 పదాలు వ్రాయగలిగేది. ఆస్వాల్డ్ బైబిల్ తో పాటు అనేక విషయాలకు సంబంధించిన ఇతర సాహిత్యాన్ని చదువుతూ ఉండేవాడు. అతడు నోట్సును చాల అరుదుగా ఇచ్చేవాడు. ఎక్కువగా పరిశుద్ధాత్మ నడిపింపు కలిగి బోధించేవాడు. కోర్టు స్టెనోగ్రాఫర్ గా షార్ట్ హ్యాండ్ లో శిక్షణ పొందిన అతని భార్య ఆయన ప్రసంగాలను షార్ట్ హ్యాండ్ విధానంలో రికార్డు చేసేది.

1910 లో ఆస్వాల్డ్ 19 గదులతో ఉన్న గృహాన్ని బైబిల్ కళాశాలకై లీజుకు తీసుకున్నాడు. వారితో పాటు 25 మంది విద్యార్థులు కలిసి నివసించేవారు. పగలు వారికి బోధిస్తూ సాయంత్రాలు స్థానిక సంఘాలలో మరియు ఇతరులకు వాక్య పరిచర్య చేసేవాడు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రతిదినాన్ని ప్రార్థన మరియు బైబిల్ ధ్యానంతో ప్రారంభించేవాడు.

1913 లో ఆస్వాల్డ్ దంపతులకు కేథ్లీన్ (kathleen) అనే కుమార్తె జన్మించింది. 1915 లో వైఎంసిఎ కాపరిగా కైరో వెళ్ళిన కొంతకాలానికి అతని భార్య, కుమార్తె కూడా కైరో వెళ్లారు. అక్కడ అతడు వాక్య పరిచర్య చేస్తుండగా ఆమె అతని ప్రసంగాలను రికార్డు చేసేది. మరియు ప్రతి ఆదివారం దాదాపు 700 మంది సైనికులకు తేనీటిని అందించి వారికి తన గృహంలో ఆతిథ్యం ఇచ్చేది. బిడ్డీ తన దినాన్ని "దేవా నీ చేతులకు ఈ దినాన్ని అందిస్తున్నాను.

ఎవరు వచ్చినా పూర్తిగా నీవే వారిని చూసుకో" అనే ప్రార్థనతో ఆమె ప్రతిదినాన్ని మొదలుపెట్టేది.

బిడ్డీ మరియు ఆస్వాల్డ్ దేవుని వాక్యాన్ని ఎంతో ప్రేమించేవారు. వారు బైబిల్ లోని ప్రతి పుస్తకాన్ని కలిసి ధ్యానించేవారు. వారి మధ్య ప్రార్థన సమయాలు ఎన్నో ఉండేవి. వారు తమ వివాహ జీవితంలో ధనం గురించి ఎన్నడూ విచారించలేదు. అతని మరణానంతరం కూడా బిడ్డీ ఆ విధానాలనే కొనసాగించింది.

జ్ఞానం మరియు హాస్యం మిళితమైన అతని మాటలు ప్రజలను ఎంతో ఆకట్టుకునేవి. ప్రతి ఒక్కరి జీవితంలో దేవునిని ఘనంగా పరిచయం చేయాలనే ఏకైక లక్ష్యంతో ఆయన జీవించాడు. అంకిత భావంతో పనివారుగా, భోదకులుగా, మిషనరీలుగా పనిచేసిన బిడ్డీ, ఆస్వాల్డ్ లు తమ సెలవు దినాలలో ప్రకృతిని మరియు దేవుని సృష్టిని ఆస్వాదించడంలో గడిపేవారు.

## ఆస్వాల్డ్ అంత్య దినాలు

అక్టోబర్ 17, 1917 లో ఆస్వాల్డ్ అపెండిసైటిస్ తో బాధపడ్డాడు. కాని ఆ సమయంలో గాజా యుద్ధం జరుగుతున్నందున తన సేవలు సైనికులకు అవసరమని భావించిన ఆస్వాల్డ్ హాస్పటల్ కు వెళ్లి చికిత్స తీసుకోలేదు. ఆక్టోబర్ 29 న అతనికి అత్యవసర పరిస్థితిలో ఆపరేషన్ చేసినప్పటికీ నవంబర్ 15, 1917 లో రక్తనాళాలు చిట్లడం వలన అతడు మరణించాడు. అతని భూస్థాపన కార్యక్రమం మిలటరీ గౌరవ లాంఛనాలతో జరిగింది.

## ఆస్వాల్డ్ రచనల ప్రచురణ - భార్య, కుమార్తెల సహకారం

"When you are in the dark, listen, and God will give you a very precious message."

ఆస్వాల్డ్ మరణించకముందు తన మొదటి పుస్తకం 'Baffled to fight better'అనే పుస్తకాన్ని రచించాడు. ఆ తరువాత అతడు వ్రాసిన అనేకమైన రచనలను ఆస్వాల్డ్ భార్య పుస్తకాలుగా, వ్యాసాలుగా ప్రచురించింది. ఆమె వాటిని షార్ట్ హ్యాండ్ పద్ధతి ద్వారా రికార్డ్ చేసింది. దాదాపు 30 పుస్తకాలను ముద్రించింది. వాటిలో ఆస్వాల్డ్ చాంబర్స్ ప్రసంగాలను ఆధారంగా చేసికొని రాసిన 'My utmost for His highest' అనుదిన ధ్యాన మాలిక విశ్వవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఇది 39 భాషలలోనికి అనువదించబడి క్రైస్తవ లోకంలో ఆధ్యాత్మిక పుస్తకంగా అనతికాలంలోనే ప్రాచుర్యం పొందింది.

ఆస్వాల్డ్ మరణించిన తరువాత మొదటి క్రిస్మస్ కు అతని భార్య బిడ్డీ అతని ప్రసంగాలను ప్రింట్ చేసి కొందరు సైనికులకు పంపింది. ఫలితంగా వారు ఆత్మీయంగా ఎంతో ప్రోత్సాహాన్ని పొందారు. అప్పటి నుండి ఆమె ప్రతి నెల వాటిని ప్రింట్ చేసి పంపసాగింది. వైఎంసిఎ వారు ప్రింటింగ్ బాధ్యత తీసికొని ప్రతి నెల 10,000 కాపీలను ప్రచురించి మెయిల్ లో పంపారు. బిడ్డీ ఆ తరువాత కొన్ని ప్రసంగాలను పుస్తక రూపంలోనికి క్రోడీకరించి పబ్లిష్ చేసింది. వాటికి విశేష ఆదరణ లభించింది. యుద్ధం పూర్తయ్యి అక్కడి మిలటరీ క్యాంప్‌ను పూర్తిగా తీసివేసే వరకు బిడ్డీ ఈజిప్టు దేశంలోనే ఉండి పరిచర్య చేసింది.

ఇంగ్లండ్‌కు వచ్చిన తరువాత, తన భర్త ప్రసంగాలను ప్రపంచానికి తెలియజేయడమే జీవిత లక్ష్యంగా ఎంచుకుంది. ఈ ప్రచురణ అంతటిలో ఆమె ఎక్కడా తన పేరును వినియోగించలేదు. తనకు వచ్చిన సంపాదనను ఒక బోర్డింగ్ హోమ్ నిర్వహణకు వినియోగించింది. 1966లో ఆమె మరణించే నాటికి దాదాపు 30 పుస్తకాలను ప్రచురించింది.

ఆస్వాల్డ్ మరణించే సమయానికి అతని కుమార్తె కేథ్లీన్ కు కేవలం 4 సంవత్సరాల వయస్సు. ఆమె క్యాంప్ లోని సైనికులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉండేది. తన జీవితమంతా తల్లిదండ్రుల బాటలోనే పయనిస్తూ దివ్యాంగుల పరిచర్య మరియు పుస్తక పరిచర్యలను కొనసాగించి 1997లో 84 ఏళ్ల వయస్సులో అవివాహితగానే మరణించింది.

## ముగింపు

తన జీవితకాలంలో ఆస్వాల్డ్ చాంబర్స్ క్రీస్తుకు సంపూర్తిగా సమర్పించుకొని ప్రజల కొరకై నిస్వార్థంగా సేవ చేశాడు. అతని మరణం తరువాత కూడా అతని భార్య, కుమార్తె చేసిన అంకితమైన పరిచర్య ద్వారా ఆస్వాల్డ్ చాంబర్స్ ఈ దినాలలోని ప్రజలను కూడా ప్రభావితం చేస్తూనే ఉన్నాడు.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల ఆధారంగా రాయబడింది. 'My utmost for His highest' అను ఆంగ్ల పుస్తకానికి తెలుగు అనువాదం 'ఆయన అత్యున్నతకు నా అత్యంతము' ఈ వ్యాసానికి ప్రేరణ)

- సహోదరి.రూత్ వినయ్,
రంగారెడ్డి



# How to counsel our children to have SELF-ESTEEM in their student life

We are in the world of change. With internet, lots of things have become easy while at the same time some jobs have become even more challenging. One such challenge today is parenting.

The encouragement and friendship received in childhood go a long way towards seeing the glass of water as half full instead of half empty. Making his /her value is one thing that builds/ breaks the child. Love to children is given conditionally "You are good because, you are obeying me" or "I will give you this, if you do that" are the offers that quite often make an impact on the character of a child. A subtle way the child is being told how to and how not to and what to be. One becomes a performer living to please the elders. His value for himself depends on the likes and dislikes, prejudices and moods of parents. Children differ in their personality but in many families they are not accepted as they are, but rather are compared, favored or ridiculed. This accounts to a conditional love and leaves a deep scar, which is reflected in their adult life.

A boy who is constantly being compared to his sister who sings well and wins prizes every time, feels that "I am no good". He may be gifted with something else but with constant comparison destroys the potential for portraying his ability, resulting in destroying his God given talent.

A common habit among most of the parents which has a very dangerous impact is giving phrases to our children, like "you never do anything right" or "you are very intelligent/ smart" such comments can contribute to a normal child innocently accepting them about himself as being true and then living upto them. This situation gives rise to people with low esteem or with high esteem. Such people cannot holdfast lasting friendships or relationships (which is very much visible these days). Their overall outlook quite often is "people are unfair to me" or "feeling of sympathy".

One more major thing we are missing in a highly commercial and materialistic world is "How worthy are we in the sight of the Lord?" I am sure God doesn't consider what we do for him or what we give him. It's only the reverence we give him and the obedience to His Word matters in one's life. The world around considers a person based on one's property, the car he drives, the money he spends, his/her designation, clothes he/she wears etc., to decide the worth of an individual. The Bible we believe and the fellowship we belong to, talks about simple lifestyle. Most of our seniors had a very simple life style (what they are and what they have had not decided their life style) which we need to practice today so that we can teach our children too. The value of a person is by his individuality directed on how he shows God's love for others. If parents could teach their children a simple life style, they would be men and women who would be looked up forever both in church and society.

"Man and woman are made in the image of God, but their self worth is in their parents hands "Christian parents need to be conscious of the responsibility and keep in mind that their children are not "small fries" to be treated as our possessions, but individuals made by a master mind.

Do not ask your children to strive for extraordinary lives, such striving may seem admirable but it is the way of foolishness.

Help them to find the wonder and the marvel of ordinary life.
Show them of joy of tasting tomatoes, apples and pears.
Show them how to cry if pets and people die
Show them the infinite pleasure in touch of a hand, and make the ordinary come alive for them.
The extraordinary will take care of itself.

-William Martin

**- Bro.Sridhar's family**, Kukatpally

## ఏప్రిల్ '20 పజిల్ - యాకోబు (3-5 అధ్యాయాలు)

**జవాబులు మరియు రెఫరెన్సులు**

**అడ్డం:**

4. మరణకరమైన విషము (3:8)
6. కీర్తనలు (5:13)
8. కనికరము (5:11)
9. దురుద్దేశము (4:3)
10. ద్విమనస్కులు (4:8)

**నిలువు:**

1. తొలకరివర్షము (5:7)
2. ప్రార్థన (5:13, 14)
3. యుద్ధములు పోరాటములు (4:1)
5. ప్రకృతి చక్రము (3:6)
7. ఓపిక (5:7)



# వాచ్‌మెన్ రావడం మంచిదే!

సమకాలీనం

అర్ధరాత్రి ఎవరో తలుపు తట్టిన శబ్దం. నిద్రనుంచి మేల్కొని ఎవరా అని చూస్తే అది తలుపు శబ్దం కాదు, కాలనీ వాచ్‌మెన్ గస్తీ తిరుగుతూ కర్రతో గట్టిగా చేస్తున్న శబ్దం. ఛ! ప్రశాంతంగా నిద్ర కూడా పోలేకపోతున్నాను.

ప్రశాంతత అనే పదం నాకే కాదు, క్రైస్తవ సంఘానికి కూడా అందని ద్రాక్షే. మొదటి శతాబ్దం నుండి నేటివరకు ఎన్నో హింసలు, సవాళ్ళు ద్వారా సంఘము ప్రయాణించింది. ప్రస్తుత సమయంలో క్రైస్తవ సమాజము మాత్రమే కాకుండా అందరూ ఎదుర్కొంటున్న సమస్యకు పరిచయం అనవసరం. మరి మానవ జాతి ఎదుర్కొంటున్న ప్రశ్నలకు జవాబు ఎక్కడ?

చిన్నపిల్లలు వారి జీవితాలలో ఎదురయ్యే సవాళ్ళకు వాక్యపు పరిష్కారం చూపడంలో సఫలమైంది సూపర్ బుక్ (Super Book). యూ ట్యూబ్‌లో సూపర్ బుక్ వీడియోస్ పిల్లల్నీ మరియు పెద్దల్ని కూడా (Back to the bible) లేఖనాల వైపు మళ్ళిస్తున్నాయి.

అభి క్యా కరోనా అన్న ప్రశ్నకు వాక్యపు సమాధానం ఏంటి? ఆదిమ సంఘంలో వచ్చిన ఒక సమస్యకు పౌలు భక్తుడు ఎలాంటి పరిష్కారం చూపాడో మనం చూద్దాం. థెస్సలోనీయక సంఘము హింస, మరణము ద్వారా ప్రయాణం చేస్తున్నప్పుడు పౌలు ఆ సంఘానికి వ్రాసిన మొదటి పత్రికకు ఎంతో ప్రాధాన్యం ఉంది.

**1 థెస్సలోనీకయులకు 1వ అధ్యాయం**

**1.పౌలు థెస్సలోనీయక సంఘాన్ని అభినందిస్తూ వారిని బట్టి దేవునికి కృతజ్ఞత వైఖరి చూపుట (1-3వ)**

"The Pastoral Attitude of encouragement and thanksgiving"

ప్రధాని మోదీ వైద్య, ఆరోగ్య, పారిశుద్ధ్య శాఖలకు చప్పట్లు ద్వారా సంఘీభావం తెలుపుట ద్వారా వారు ఎంతో ఉత్తేజం పొందినట్లు తెలుస్తుంది. కష్టకాలంలో ఉన్న సంఘాన్ని, వారిలో ఉన్న మంచి లక్షణాలను చూపడం ద్వారా నూతన ఉత్సాహాన్ని నింపాడు పౌలు భక్తుడు. వారి జీవితంలో దేవుని పట్ల భక్తి విశ్వాసాలు, ప్రేమ, నిరీక్షణ గుర్తిస్తూ వాటిని బట్టి దేవునికి కృతజ్ఞత తెలియజేస్తూ వారిని అభినందిస్తున్నాడు.

ఓ నేటి పౌలా! ఎక్కడ నీ థెస్సలోనీయక. సహాయం కోరే మాసిదోనీయుడు ఇంకా కన్పించలేదా! చీకట్లో చిరు దర్శనంలే అని చిన్న చూపు చూద్దామా? జీవం లేని చప్పట్లుతోనే ఉత్సాహం మాటున ఊటగా మారితే జీవం కల్గిన దేవుని మాటలతో నిండిన నా ప్రోత్సాహం అవసరంలో ఉన్న విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్‌కు నూతన ఉత్తేజపు ప్రవాహమే.

మరోక ముఖ్య విషయం, ప్రస్తుత పరిస్థితులలో మన విశ్వాసం రాబోయే జీతాలు లేక సేవింగ్ ఖాతల మీదనా లేక ఎప్పుడూ చెప్పే 'విశ్వాసంతో దేవుని వైపు చూస్తాము' అన్న సత్యం మీదనా? దేవుని ప్రేమించే విషయంలో మనం పాసైనట్టేనా? మన నిరీక్షణకు కారణం ప్రభువేనా? ఇలాంటి సమయంలో మనలో దేవుని పట్ల ఎలాంటి వైఖరి ఉందో మనసాక్షి అనే టెస్టింగ్ కిట్ ద్వారా పరీక్ష చేసుకోవాలి.

**2.సువార్తకు థెస్సలోనీకయుల స్పందన తెలియజేయుట (4-6వ)**

"The Believer's Altitude in responding to the gospel"

1 థెస్స 2:2, అపొ.కా 17:1-9 లను బట్టి పౌలు వారికి శ్రమలలోనే సువార్తను అందించాడు. వారు కూడా ఉపద్రవంలోనే సువార్తను అంగీకరించి ప్రభువును పోలి నడుస్తున్నారు. ప్రస్తుతమున్న ఉపద్రవంలో దేవుని శక్తి ప్రభావముతో, పరిశుద్ధాత్మ సాయంతో మనం సువార్తను ప్రకటిస్తే ప్రజలు రక్షణ పొందుతారు అన్న సంపూర్ణ నిశ్చయతతో విన్నూత మార్గాల ద్వారా సౌవార్తీకరణను, శిష్యరికాన్ని కొనసాగిద్దాం!

ఇప్పుడు ఉన్న పరిస్థితులలో మాత్రమే కాకుండా మాములుగా యౌవనస్తులను నేరుగా చేరుకునే వ్యూహాలు, నియమావళి ఏమైనా ఉన్నవా? మనం సేవిస్తున్నది e - People, మీడియా, ఆన్‌లైన్ జనరేషన్ అని దేవుడే లాక్‌డౌన్ ద్వారా మరొకసారి గుర్తుచేసాడు. చిరిగిన ప్యాంట్స్, పచ్చబొట్లు, పోనీ టేల్ ఉన్నవారిని పాపులుగా కాక మనుష్యులుగా చూసినప్పుడు ఈ తరాన్ని చేరుకోవడానికి అర్హత సంపాదించినట్లే!

మనము ఇళ్ళలో ఉండి హాయిగా ఆరాధన, ప్రార్థనలు చేసుకుంటున్నాము, మరి సామాన్య ప్రజల పరిస్థితేంటి? సువార్తకు స్పందించిన మనము ప్రభువును పోలి నడవడానికి మరొకసారి స్పందించాలి. పేదవారికి, దిక్కులేని వారికి, అవసరంలో ఉన్న దైవజనులకి మన స్పందన మాటలలో మాత్రము కాక పనులలో కూడా ఉండాలి అన్న సత్యం అందరికీ అర్థమయ్యిందోలేదో. యుఇయస్ఐ-టియస్

కుటుంబమంతా శక్తికి మించిన దాతృత్వం చూపించింది. దేవునికే మహిమ! ఎన్నడూ స్పందించని వారు లేక ఇవ్వడానికి వెనుకాడే వారు అడిగే ప్రశ్న, ఎన్ని మార్లు చేయాలి? ఏడుమార్లా అని అడిగితే... ప్రొ.ఇనాక్ గారి విశ్వాసపు చేపల కూర వాసన నా వంట గదిలోకి కూడా వచ్చేవరకు. చిన్న వాడి వద్ద ఉన్న రెండు చిన్న చేపలు యేసయ్య చేతిలోకి వెళ్ళేంత పెద్ద మనస్సు వచ్చేవరకు...

### 3.పౌలు థెస్సలోనీయక సంఘాన్ని మాదిరిగా/సందేశంగా చూపుట (7-10వ)

### "The Church's Magnitude of Mission towards the nations"

థెస్సలోనీయక సంఘము మాసిదోనియలో, అకయలో ప్రతిచోట మాదిరి కనబరుస్తూ వాక్యపు గంటను, సువార్త మంటను అందరికీ అంటించింది. వాళ్ళ జీవితాలు దేవుని లక్షణాలను కూడా వివరిస్తునట్లు పౌలు చెప్పకనే చెప్పాడు. ప్రభువుతోనే వారికి పరిష్కారము, ఆయన పునరుత్థానము, రాకడ వలననే నిరీక్షణ అనే సందేశం సుస్పష్టం.

సందేశం అనగానే ప్రసంగాలు అనుకునేరు! అలా అనుకుంటే జూమ్ జామ్‌లో కాలేసినట్లే. యూ ట్యూబ్ గొట్టంలో అమాంతం అడుగుకు చేరినట్టే... అధిక ప్రసంగాలను క్వారంటైన్ చేసి, పసలేని సందేశాలకు భౌతౌక దూరం పాటిస్తూ, సమరయలో యాకోబు బావి ఎక్కడా అని వెతికితే మంచిది. జీవజలము చేదుకోవడానికి సహాయం చేసినవారమవుతాము.

"నబీల్ ఖురేషి(ఇస్లాం నుండి రక్షించబడి, క్యాన్సర్‌తో మరణించిన విశ్వాసి) ఎవరు? యేసు క్రీస్తుకు అతనికి సంబంధం ఏమిటి అని ఒక ముస్లిం సహోదరి నా క్రైస్తవ స్నేహితుడ్ని అడిగింది. సువార్త పవనాలు వీస్తున్నాయి, ఇక బావి దగ్గర కుండ విడిచి పెట్టడమే మిగిలింది కాబోలు!

"ఈ తెగులు దేవుడు పంపిస్తే, మరి దేవుడే తన ప్రజలను చంపేస్తుంటే, మనము వారిని రక్షించడం ఆయన చిత్తానికి వ్యతిరేకమే కదా! అన్న రామ్‌గోపాల్ వర్మ లాంటి వాళ్ళ వాదనకు మన వద్ద సమాధానం ఉందా? క్రైస్తవులు ఏవిధంగా ఈ సమస్యకు పరిష్కారం చూపుతారో అని నేటి మాసిదోనియ, అకయలు ఎదురు చూస్తున్నాయి. చైనా తప్పా లేక మానవుడు తన స్వేచ్ఛను కాలరాసి సృష్టిని, పర్యావరణాన్ని పాడుచేసి చేతులు కాల్చుకోవడం తప్పా? చప్పట్లు, దీపాలు ఈ సమస్యకు పరిష్కామేనా లేక క్రైస్తవ గొంతుక దేవుని నైజాన్ని బయటపెట్టి ఆయనలో పరిష్కారాన్ని ప్రపంచానికి మాదిరిగా/సందేశంగా చూయించగలదా?

వాచ్‌మెన్ మరలా శబ్దం చేయక ముందే నిద్రపోవాలి. కాని ప్రభువు పట్ల నా వైఖరి, ప్రజల అవసరాలకు నా స్పందన, ప్రపంచానికి నా సందేశం ఏమిటి అన్న ప్రశ్నలకు నిద్ర పట్టడంలేదు. వాచ్‌మెన్ రావడం మంచిదే!

– సహో.సందీప్,స్టాఫ్,రంగారెడ్డి

PUZZLE

## మే'20 పజిల్ – యూదా (1 అధ్యాయం)

**అడ్డం:**

1.మోషే శరీరమును గూర్చి మిఖాయేలు ఎవరితో వాదించెను?

2.సృష్టి ఆరంభములోని మానవుడు ఎవరు?

6.దేవుడు ఇశ్రాయేలీయులను రక్షించినను ఆయనయందు విశ్వాసముంచనివారు చివరికి ఏమయ్యారు?

7.క్రీస్తునందు భద్రము చేయబడినవారిలో విస్తరించబడవలసిన లక్షణాలు ఏమిటి?

8.అబద్ధ బోధకుల యొక్క స్వభావం ఏమిటి?

9.డబ్బుకొరకు ఆశపడి తప్పుమార్గములో దేవుని పరిచర్యను చేసినదెవరు?


**నిలువు:**

3.దేవదూతలు దేవుడిచ్చిన ఏ ఆధికృతను నిలుపుకోలేక పోయారు?

4.సొదొమ గొమొఱ్ఱా పట్టణస్థుల ప్రధాన పాపం ఏమిటి?

5.మోషే, యెహోషువా, కాలేబు ఇశ్రాయేలీయులను ఏ విషయంలో దేవునికి విధేయత చూపమని ప్రోత్సహించారు?

7.దేవుని యెదుట యదార్థ హృదయముతో అర్పణను అర్పించకపోవుట చేత శ్రమను కొనితెచ్చుకొన్నదెవరు?




– సహోదరి. త్రివేణి శ్రీను, రామాంతపూర్

# TREASURER'S REPORT

# కోశాధికారి కలం నుండి.....

**"అందుకు దూత నీ ప్రార్థనలును నీ ధర్మకార్యములును దేవుని సన్నిధికి జ్ఞాపకార్థముగా చేరినవి" (అపో.కా 10:4).**

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ–టి.యస్** సభ్యులకు ప్రభు క్రీస్తు నామములో శుభములు.

మన సభ్యులు ఎవరు కూడా కోవిడ్–19కి గురికాకుండా గొప్ప దేవుడు మనలను కాపాడుతున్న దాన్ని బట్టి ఆయన్ని స్తుతిస్తున్నాను మరియు లాక్‌డౌన్‌ని పాటిస్తూ అందరు ఇంటి వద్దనే ఉండి క్షేమముగా ఉన్నారని నమ్ముచున్నాను. మన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ పిలుపు మేరకు ఈ కష్టకాలంలో ఆయన వాక్యంలో చెప్పబడినట్లుగా మనలో ఎంతో మంది ముందుకి వచ్చి కోవిడ్–19 ఫండ్‌కి ధారాళముగా ఇచ్చిన దానిబట్టి దాదాపుగా **రూ.9.52 లక్షల** వరకు సమకూర్చబడినవి. ఈ ఫండ్‌ని 65 పాస్టర్లుకి, ఇబ్బందిలో వున్న 103 విద్యార్థులు మరియు నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్‌కి, 4 గ్రాడ్యుయేట్ హెల్పర్స్‌కు, 5 అనాథ ఆశ్రయాలకు, 2 సోషల్ వర్కింగ్ గ్రూప్స్‌కి తద్వారా అనేకమందికి ఆహారము, నిత్యావసరాలు మరియు పోలీస్‌లకు మాస్కులు, శానిటైజర్స్‌కి ఇవ్వడము జరిగింది.

కోవిడ్–19 ఎన్నో ఇబ్బందులతో పాటు కొన్ని పాఠాలు కూడా నేర్పిస్తుంది!!! సాంకేతికతతో ఎంతో ముందుకి దూసుకుపోతున్నా! ఒక్క చిన్న వైరస్ మనము ఎంతో ప్రశాంతముగా వుంది అనుకుంటున్న ప్రపంచము మొత్తాన్ని తలక్రిందులు చెయ్యగలదని, ముఖ్యముగా మనకు, మోషే కాలములో తన ప్రజలను విడిపించడానికి దేవుడు పంపించిన తెగులులను ఒకసారి గుర్తుచేస్తుంది, ఈ బిజీ బిజీ గా గడిపే జీవితములో కొంత నెమ్మదిని, కుటుంబముతో మంచి క్వాలిటీ సమయమును, దేవునితో మరెక్కువ సమయము గడపడం, ఆయన రాకడకు ఎంత సిద్ధపాటు కలిగి ఉన్నామో పరీక్షించుకోవడానికి, ఇరుగు పొరుగు వారి గురించి మరెక్కువగా ప్రార్థించడము మరియు బాధ్యతగా మసులుకోవడము, దాచుకోవడము కంటె నలుగురికి పంచడములోనే ఎక్కువ సంతృప్తి ఉన్నదని, దేవుడు అందుకే ఇస్తున్నాడన్న గ్రహింపు, ఇదే ఆయన ఉద్దేశమని. ఇంకా ఎన్నో ఉన్నవి. చివరిగా అపొస్తలుల కార్యములలో 4వ అధ్యాయములోని ఆదిమ క్రైస్తవులు ఎలాగూ తమకున్నది అంతా తీసుకువచ్చి శిష్యుల పాదాలవద్ద పెట్టి బీదలతో పంచుకొని పరిచర్యలో పాలుపంచుకున్న సంఘటనలను మరొక్కసారి ఈ కోవిడ్–19 సమయములో గుర్తుచేసుకుంటూ పరిచర్య గురించి ప్రార్థన చేద్దాము.

**ప్రశ్న:** ట్రెజరర్స్ గ్రూపులో ఇవ్వబడిన సమాచారం ప్రతి సభ్యునికి తప్పకుండ చేరాలి అంటే ఏమి చేయాలి?

**జవాబు:** ఆయా సమాచారం వెంటనే లోకల్ గ్రూప్స్‌లో షేర్ చేయాలి. అదేవిధముగా లోకల్ ఇ.యు/ఇ.జి.యఫ్ సమావేశాలలో తప్పకుండ సమయము తీసుకొని ప్రకటించాలి, ఇది కోశాధికారిగా మన కనీస బాధ్యత.

### స్తుతించండి

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. కోవిడ్–19ను తగిన విధముగా ఎదుర్కోవడానికి మన స్టాఫ్‌కి చిన్న గిఫ్ట్‌ని ఇవ్వగలిగిన దాన్ని బట్టి
3. కోవిడ్–19 ఫండ్‌కి వచ్చిన అద్భుతమైన స్పందన ద్వారా అనేక మందికి సహాయము చేయగలిగిన దాన్ని బట్టి

### ప్రార్థించండి

1. ప్రతి నెల బడ్జెట్ రూ.7.7 లక్షల కొరకు, తగిన విధముగా అన్ని ఇ.యు, ఇ.జి.యఫ్‌లు స్పందించులాగున
2. కోవిడ్–19కి మన సభ్యులెవరూ గురికాకుండా, తొందరగా ఈ వైరస్ కట్టడి చేయబడులాగున
3. స్టడీ సెంటర్ 2వ మరియు 3వ దశ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అవసరమైన వనరుల గురించి

ఇట్లు,
క్రీస్తులో మీ సహోదరుడు,
డి. అనీల్ కుమార్

**UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs.**

**APRIL-20**

| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
|---|---|---|---|
| General Contribution | 6,21,278 | Field Staff Salaries | 3,92,728 |
| Staff Support | 65,550 | Office Staff Salaries | 55,153 |
| UESI | 1,64,538 | Covid - 19 Support to Staff | 70,000 |
| | | Office Rent | 13,000 |
| | | Repairs & Maintenance | 3,041 |
| | | UESI | 1,89,538 |
| | | NEGF | 3,000 |
| | | SWF | 1,24,906 |
| Total | 8,51,366 | Total | 8,51,366 |

# కరోనా! క్యా కర్నా?

విద్యార్థులు వార్షిక పరీక్షలు రాస్తున్న సమయం
ఉద్యోగార్థులు ఎంపిక పోటీలకు కుస్తీ పడుతున్న కాలం
పెద్దలు పిల్లల భవిష్యత్తుకై శ్రమిస్తున్న వేళ
ముంచుకొచ్చి విరుచుకుపడిన ఓ మాయదారి రోగం
ఎవరికీ అంతుబట్టని ఓ వింత గరళం
ఎందరినో బలి తీసుకున్న క్రూర మృత్యు హేళ

పిల్లా పెద్దా తేడా లేదు ధనికం పేదరికం కానే రాదు
చిన్నా గొప్పా కొలతా కాదు దర్పం దైన్యం తూచ్
తూర్పూ పడమర హద్దే వద్దు
ఉత్తర దక్షిణం ఉలుకే రద్దు
స్వదేశం విదేశం భేదం ఖేదం జాతీ ధర్మం
విభేదానికి విముఖం

బాసలన్ని వేరయినా భారమొక్కటే
దేశాలు ఏవయినా ధ్యేయమొక్కటే
మతలబులెన్నయినా మథనమొక్కటే
అందరికీ కావాల్సింది ఆరోగ్యమే
ఆ ఆరోగ్యమే మహా భాగ్యమని మరిచాం
ఈ ఆధునికతే మా పురోగతని అరిచాం

వస్తు వాదంలో పైసలకు పస్తులైనా ఉన్నాం కానీ
పచ్చని జీవితాలను పాడు చేసుకుంటూ వచ్చాం
పర్యావరణాన్ని మరచి అరణ్యాలను కరచి
జనావరణలను చెరచి కృత్రిమావరణలను తెరచి
శారీరకంగా మానసికంగా ఆధ్యాత్మికంగా
మేధోపరంగా సంఘజీవులమని మరిచాం

అందుకే మూలాలను గుర్తు చేసుకుందాం
వర్నా (వద్దా) సమూలంగా నాశనమవుతాం
మౌళికాలను మననం చేసుకుందాం
లేదంటే ప్రణాళికలన్నీ హననం అవుతాయి
ఎందుకు పుట్టాం? ఎలా బ్రతుకుతున్నాం?
మానవ జన్మ సార్థకమేనా?
లేక దానవ జనంలా స్వార్థమేనా?

ఆలోచించమని ఓ అవకాశం ఇచ్చాడు ఆ పైవాడు
తనకి ఇష్టంగా ఉండమంటున్నాడు ఆ దయగలవాడు
తన్ను పోలి జీవించమంటున్నాడు జీవమిచ్చినవాడు
ముందూ వెనకా తేడాలో అందరూ పోయే వారే
ఆ వ్యవధిలో ఏం చేస్తున్నాం?
తొంగి చూద్దాం మన స్వగతం!
చేసుకుందాం అంతర్మథనం!!
సాగిద్దాం సాఫీగా ఈ భూప్రయాణం!!!

...దేవా, ఏదో ఒకటి చెయ్యవా...
... జహాపనా, కుచ్ తో కరోనా...

– సహో.రాజేష్ బాబు గుడిపల్లె,
హైదరాబాద్

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.